ఆంధ్ర సచిత్ర వారపత్రిక
—: చందా రేట్లు :—
విడి ప్రతి ... రు. 0-30 నయా పై.
6 నెలల చందా ... ,, 7-80 నయా పై.
సంవత్సర చందా ... ,, 15-60 నయా పై.
భారతి
విడి ప్రతి ... రు. 1 00
6 నెలల చందా ... ,, 6 00
సంవత్సర చందా ... ,, 12 00

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 6

ఆంధ్ర పత్రిక చందా వివరం

	ఏజెంటుద్వారా రు. న పై.	పోస్టుద్వారా రు. న పై.
సాధారణ దినములలో విడిపత్రిక	0-08	—
ఆదివారపు పత్రిక	0-13	—
ఒక నెల	2-65	2-75
3 నెలలు (ముందుగా చెల్లించిన వారికి)	7-75	8-00
6 నెలలు ,, ,,	15-50	16-00
ఒక సంవత్సరం ,, ,,	31-00	32-00

సోమవారం 6-4-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

టర్కీ-గ్రీస్‌లతో సైప్రస్ మైత్రీ ఒప్పందం రద్దు

సైప్రస్ ప్రభుత్వ ప్రకటన: టర్కీ ఉల్లంఘనఫలితమని మకారియోస్ లేఖ

ఏకపక్ష నిర్ణయం వీల్లేదని అంకారా హెచ్చరిక

నికోసియా, ఏప్రిల్ 5 :

గ్రీసుతోను, టర్కీతోను కల మైత్రీ ఒప్పందం అంతమొంది నట్లేనని సైప్రస్ ప్రభుత్వం గత రాత్రి ప్రకటించింది.

1960 లో సైప్రస్, గ్రీసు, టర్కీల మధ్య జరిగిన ఒప్పందం పరంగా గ్రీసు, టర్కీలు సైప్రస్‌లో తమ సైన్యాలు వుంచేందుకు హక్కు సంపాదించినవి.

మైత్రీఒప్పందం మూలసూత్రాలనే టర్కీ అతిక్రమించినందున ఒప్పందంలో బుణం తీరిపోయినట్లేనని, సైప్రస్ ఇకదానికి కట్టుబడివుండదని అధ్యక్షుడు మకారియోస్ టర్కీ ప్రధాని శ్రీ ఇస్మత్ ఇనోనూకు వ్రాసినలేఖలో స్పష్టంచేశారని నిన్న ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

650 మంది నభ్యులుకల సపాలా న్ని స్వతంత్రబిరానికి ఉపసంహరించుకోవాలని మకారియోస్ చేసిన అభ్యర్థనను టర్కీ పాటించక పోవడం మైత్రీఒప్పందాన్ని అక్షరాలా ఉల్లంఘించడమేనని కూడా సైప్రస్ ప్రభుత్వం తన ప్రకటనలో సువిదితం చేసింది.

ఈ మూడురాజ్యాలు తమ అందరిరక్షణలో ఒకరిలో ఒకరు సహకరించాలని మైత్రీ ఒప్పందం పేర్కొన్నది.

తమ శాంతిభద్రతల రక్షణ ఐక్యరాజ్య సమితి వ్రణాళిక సూత్రాలకు అనుగుణమని సైప్రస్, గ్రీసు, టర్కీలు భావించి క్రింది కార్యములకు అంగీకరించినవి.

(1) తమ రక్షణకై ఒకరిలోఒకరు సహకరించడం.

(2) సైప్రస్ ప్రదేశాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని రక్షించడం.

(3) ఇందునిమిత్తం సైప్రస్‌లో త్రివర్గ సైనిక ప్రధాన కార్యాలయం ఏర్పాటు చెయ్యడం. అందులో గ్రీసు సైనికులు 650 మంది, టర్కీ సైనికులు 650 మంది వుండవలెను.

ప్రధాన సైనికాధికారిగా ఒక ఏడాది సైప్రస్ పౌరుడు, ఇంకొక ఏడాది గ్రీక్ ప్రతినిధి, మూడవ ఏడాది టర్కీ ప్రతినిధి వ్యవహరించాలి. గ్రీక్, టర్కిష్ ఆఫీసర్లు సైప్రస్ సైనికులకు శిక్షణనివ్వాలి.

మన్యోర్రాగ్రామంలో సంఘర్షణలు జరిగినవి. అచ్చట సమితి శాపలాకేంద్రంవున్నది. రెండువైపులనుంచి గ్రీక్ సైప్రియట్‌లు దాడి చేస్తున్నారు.

టర్కీ తిరస్కృతి

అంకారా, ఏప్రిల్ 5 : టర్కీతో మైత్రి ఒప్పందాన్ని రద్దుచేస్తూ సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ చేసినిర్ణయాన్ని టర్కిష్ ప్రభుత్వం త్రోసివుచ్చుతున్నదని విదేశాంగ మంత్రి శ్రీ ఎర్కిన్ నిన్న విక్కడ ప్రకటించారు.

మకారియోస్‌కు తనంతతానుగా అట్టి నిర్ణయంచేసే అధికారం లేదని ఆయన అన్నారు.

సైప్రస్‌లో మళ్లీ కాల్పులు

శాంతి స్థాపనకు సమితి సేనల కృషి

నికోసియా. ఏప్రిల్ 5: సైప్రస్‌లో టర్కిష్‌గ్రామమైన కొక్కినగ్రామంవద్ద నిన్న మధ్యాహ్నం మళ్లీకాల్పులు ప్రారంభమైనట్లు సమితి ప్రతినిధి ఒకరు వెల్లడించారు. మొన్న సమితి గస్తీదళంపైకూడా పరిగా ఇదే గ్రామంలో కాల్పులు జరిగాయి.

సమితి సైన్యాలు టర్కిష్, సైప్రస్ ముఠాలమధ్య కాల్పుల విరమణకు ప్రయత్నిస్తున్నాయి.

ఆగ్రామంలో సైప్రస్, టర్కిష్‌ముఠాల మధ్య కాల్పులు విరమింపజేయటానికి సమితి సైన్యాలు ప్రయత్నిస్తున్నాయి.

మొన్నకూడా ఇలా కాల్పులు విరమింపజేయటానికి ప్రయత్నించిన సందర్భంలోనే సమితి గస్తీదళం మూడు పర్వతగ్రామాల మధ్య కాల్పులకు గురియై ంది. కాల్పులలో ఒక టర్కిష్ సైప్రస్ పౌరుడు మరణించాడు. ఒక గ్రీక్ సైప్రస్ గాయపడ్డాడు.

ఉత్తరనికోసియా శివారైన ఒమోర్డిటాలో కాలుగుతడవలు కాల్పులు జరిగినట్లు సమితి ప్రతినిధి చెప్పారు. అక్కడ గ్రీక్, టర్కిష్ వర్గాలమధ్య కాల్పులు జరగకుండా సమితి అధ్వర్యాన బ్రిటిష్ సైనికులు కాపలాగా నిలిచారు.

సైప్రస్ వాయవ్యప్రాంతంలో కూడా కాల్పులు జరిగినట్లు తెలియవచ్చింది.

"అబ్దుల్లా విడుదలవల్ల ఏ అవాంతరం రాదు"

కాశ్మీర్ ప్రధాని సాదిక్, హోమ్ మంత్రి ధార్ల హామీ: ఢిల్లీకి బక్షీ రాక

శ్రీనగర్, ఏప్రిల్ 4: రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సాధనకు సమైక్యత, సంపూర్ణ మతసామరస్యం అత్యవసరమని కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ నేడుప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మతశాంతిని కాపాడుతుండటం వల్ల కాశ్మీర్, దేశంలో విశిష్టమైన స్థానం ఆక్రమిస్తోందనీ, ఎట్టి పరిస్థితులలో నైనాసరే ఈ విశిష్టతను నిలుపుకొనటం జరుగుతుందనీ, రాష్ట్రంలో సమైక్యతను భంగపరచడానికి ప్రయత్నించేవారిపై కఠినమైనచర్య తీసుకొనటం జరుగుతుందనీకూడా శ్రీ సాదిక్ నేడు ఇక్కడ బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

రాష్ట్రంలో ఈ నాడు ప్రతి పౌరునకు సంపూర్ణమైన రాజకీయ స్వాతంత్ర్యం లభించజేయబడిందనీ, ఈ స్వాతంత్ర్యాన్ని వినియోగించుకుని అల్లరి లేవతీయడానికి ప్రయత్నించేవారిని యీపద్దేశానికీ శత్రువుగా పరిగణించటం జరుగుతుందనీ ఆయన స్పష్టంచేశారు

ఋజువైన ఆలోచనలకు అవసరమైన వాతావరణం సృష్టించడానికే షేక్ అబ్దుల్లాను, కాశ్మీర్ కుట్రకేసులో ముద్దాయిలుగా పేర్కొనబడిన ఇతరులను విడుదలచెయ్యాలని రాష్ట్రప్రభుత్వం నిశ్చయించదని శ్రీ సాదిక్ చెప్పారు. అయితే, ఈ నిర్ణయం రాష్ట్రంలో శాంతిని భంగపరచాలన్న సంకల్పంతో ఉన్నవారిని అప్రతిభులను చేసేందనీ, వీరిని నిర్దాక్షిణ్యంగా అణిచివేయటం జరుగుతుందనీ చెప్పారు.

హజ్‌బల్ పాల్కు కేసును ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించలేదనీ, బాంబు కేసును ఉపసంహరించుకునే విషయం పరిశీలనలో ఉన్నదనీ ఆయన ప్రకటించారు. ఈ చర్యలు, రాష్ట్రంలో మామూలు పరిస్థితులను పూర్తిగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం తలపెట్టిన విధానానికి అనుగుణమైనవేనని తెల్పారు.

కాశ్మీర్ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 —కాశ్మీర్ అవ్యవహారంగకశాఖమంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు ఇక్కడ కేంద్ర వాయకులతో కాశ్మీర్ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిని గూర్చి చర్చలు కొనసాగించి, షేక్ అబ్దుల్లాను విడుదల చెయ్యాలని ప్రతిపాదించారు.

ఆయన నేడు ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. శ్రీ ధార్ ఇటీవల ఇక్కడకు వచ్చిన దలైలామా శ్రీ నెహ్రూను కలుసుకొనటం ఇది రెండవసారి.

పార్లమెంటులోని కొందరు ప్రముఖ కాంగ్రెసు సభ్యులతో జరిపిన ఇష్టాగోష్ఠి సమావేశంలో శ్రీ ధార్ మాట్లాడుతూ షేక్ అబ్దుల్లా విడుదలవల్ల రాష్ట్రంలో నెడు పరిణామాలు కలుగుతాయని ఆందోళన చెందవలసిన పనిలేదని చెప్పినట్లు తెలిసింది.

ఆయన, రాష్ట్రంలో నెలకొనివున్న రాజకీయ పరిస్థితిని మ్నాలంగాసమీక్షించి, శ్రీఅబ్దుల్లాను విడుదల చెయ్యాలన్న నిర్ణయానికి దారితీసిన సంఘటనలను వివరించారు.

సమావేశానికి పార్లమెంటు కాంగ్రెసు పార్టీ కార్యవర్గ సభ్యులుకూడా కొంతమంది హాజరయ్యారు. డా. హరేన్ష్ మెహతాబ్ అధ్యక్షత వహించారు.

మిగతాదేశంతో కాశ్మీర్‌కు గల సంబంధం విషయంలో కొన్నివర్గాలవారు వ్యక్తం చేసిన ఆందోళన అనవసరమైనదనీ శ్రీధార్ పార్లమెంటు సభ్యులకు చెప్పినట్లు తెలిసింది.

రాష్ట్రంలో మత సామరస్యం ఎప్పుడూ ఉంటూనే ఉన్నదనీ, ఇకముందుకూడా ఉంటుందనీ ఆయన చెప్పారు.

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ శ్రీధార్‌కు కృతజ్ఞత తెల్పుతూ ఇలా అన్నారు: "మనమంతా సమైకంగా ఉన్నాం ముందుకూడాఅలాగేఉంటాం. ప్రసంగంలో ఏశక్తిమనలను విడతీయజాలదు."

ఢిల్లికి బక్షీ రాక

బక్షీగులామ్ మహమ్మద్ నేడు జమ్మూ నుంచి ఇక్కడకు వచ్చారు: ప్రత్యేకించి ఏశాఖకు సంబంధించిన కేంద్ర మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రితో సాయంత్రం సమాలోచనలుజరిపారు.

సదర్-ఇ-రియాసత్ డా. కరణ్‌సింగ్‌కూడా శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు.

సైప్రస్‌లో ఉపాధ్యక్షుడు (టర్కిష్ సంతతి వ్యక్తి) డా. కుచక్ నికోసియాలో సమితి సేనానులను కలుసుకున్నప్పటి దృశ్యం. ఇందులో ఎడమనుంచి కుడికి : లెఫ్‌టినెంట్ జనరల్ జోసెఫ్ ఆడమ్స్ (ఐర్లండ్), కర్నల్ జోసెఫ్‌హాకెన్ స్వీడన్, డా. కుచక్, లెఫ్‌టినెంట్ కర్నల్ జోకోసునిక్ (ఫిన్లండ్), కర్నల్ ఏడమ్ (కెనడా), ప్రేమ్‌సింగ్ గ్యాని (బారెత్)ఉన్నారు. గ్యాని సమితిసేనలఅధిపతి.

'మిగ్'ల వ్యవహారం ఎటూ తేలనిస్థితి

రష్యాకు ప్రతినిధివర్గాన్ని పంపడంలో ఆలస్యానికి కారణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 :

భారత వైమానిక దళానికి తక్షణమే అవసరమై వున్న మిగ్ ఫైటర్ విమానాల ఉత్పత్తికి ఉపక్రమించడం బహుశా సంభవమని మిగ్ వ్యవహారంలో తాజా పరిణామాలబట్టి తెలుస్తున్నది.

మున్ముందు సోవియట్‌రష్యా ఇంకా మంచిరకం మిగ్ విమానాలను యివ్వదలచిందా? లేదా అన్న విషయంపై సైనికగతి ఆధారపడి వుండగలదని అనుకొంటున్నారు.

ఇరాక్, ఇండోనీసియా, సంయుక్త అరబ్ రిపబ్లిక్‌కు మిగ్ 21 తరగతి జెట్ విమానాలు గతంలో కొద్దిగా సప్లయి చెయ్యబడినప్పటికీ, ఆ రాజ్యాలలో ఏదీ మాస్కోనుంచి అంతకంటె మంచి విమానాలు సంపాదించుకొనలేక పోవడం గమనార్హం. అయితే ఏరాజ్యమూ రష్యన్ సామగ్రిని ఉత్పత్తిచెయ్యడం లేదన్న నిషయం కూడా గమనించవలసి వుంటుంది.

రాత్రులలోను, ఏవాతావరణంలోనైనా పనిచెయ్యగల ఫైటర్ విమానమను బారత్‌కు సప్లయిచెయ్యడానికి రష్యా అంగీకరించింది లేదీ యింతవరకు వెల్లడికాలేదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

హిందూస్తాన్ ఫైటర్ 24 తరగతి విమానాలను మిగ్‌విమానాల ఉత్పత్తి మించుతుందా? అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు.

భారత్‌కు రష్యా ఏవో అరు విమానాలు పంపిణీచెయ్యటంగా ప్రచారం, రకెట్లు, ఇంజన్లు, విమానాల ఉత్పత్తి, కేంద్రాలు మూడింటిని స్థాపిస్తారనే ప్రచారం తప్పితే భారత్‌కు నిజంగా అత్యవసరమైవున్న, విమానాలను రష్యా యిస్తుందా? అన్నది తేలడంలేదని వ్యాఖ్యానిస్తున్నారు.

మొదట జరిగిన ఏర్పాట్ల సవరణ రష్యా ప్రదర్శిస్తున్న వైఖరే మాస్కోకు భారత ప్రవీణుల ప్రతినిధివర్గాన్ని పంపడంలో విలంబనకు కారణమని చెబుతున్నారు. ఎక్కువవ్యవధిలో తక్కువవడ్డీపై వరవతి సంపాదించడం; ఇంకా మంచిరకం మిగ్ విమానం సంపాదించుకొనడం భారత ప్రవీణుల ఆశయమైవున్నది.

మరి వీరు మాస్కోకు ఇంకా ఎందుకు బయలుదేరలేదో పార్లమెంటుకు కాని, ప్రజలకు కాని ప్రభుత్వం చెప్పినట్లుండడంలేదు.

రష్యన్ విమానాలు చాలా ఖరీదైనవనీ, విడిసామగ్రిధరలు, దేశ అవసరాలబట్టి తెగపెరుగుతూ వుంటవని కొందరువ్యాఖ్యానిస్తున్నారు.

హిందూస్తాన్ ఎయర్‌క్రాఫ్ట్ లిమిటెడ్ ఏరోనాటిక్స్ ఇండియా లిమిటెడ్, ఏవ్రోలాంటి ఒక కంపెనీ యాజమాన్యంలోకి తోసుకొనిరాబడగలదని తెలుస్తున్నది. ఒకరకం విమానం ఉత్పత్తికి అనుబంధ సంస్థరూపొందవచ్చునంటున్నారు.

ఒక్కసంస్థ ఆధ్వర్యంలో విమానోత్పత్తి జరగడం శుభోదర్కం. ప్రస్తుతం హిందూస్తాన్ ఎయర్ క్రాఫ్ట్ సంస్థ అధిపతిగా వుంటున్న ఎయిర్‌వైస్ మార్షల్ రంజన్ దత్ ఈ మొదటి ఐక్యసంస్థకు అధినేతగా వుండవచ్చునని తెలుస్తున్నది.

ఈ సారి అన్నిస్థానాలకు స్వతంత్రపార్టీ పోటీ

గాయత్రీదేవి వెల్లడి

బొంబాయి, ఏప్రిల్ 4 : ఈసారి లోక్‌సభలోనూ, వివిధరాష్ట్ర శాసనసభలోనూ ఉన్న అన్నిస్థానాలకు స్వతంత్రపార్టీ పోటీచేస్తుందని, ఆపార్టీ నాయకురాలు శ్రీమతి గాయత్రీదేవి ఈ సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో వెల్లడించారు.

అధికారంనుంచి కాంగ్రెస్‌ను గద్దె దింపగలిగినపార్టీ ఒక్క తమపార్టీయేనని కాంగ్రెస్ పరిపాలన అసమర్థతకు, అవినీతికి అలవాలమైందని నానాటికి పెరిగిపోతున్న ధరలను అదుపుచేయగల స్థితిలోకూడాలేదని ఆమె అన్నారు.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసాని కాంగ్రెస్‌వారుకూడా ప్రభుత్వ విధానాల పట్ల అయిష్టత వ్యక్తంచేస్తున్నారని "ఇంటా బయటా మిత్రులను కోల్పోవడమే" ఇందుకు కారణమని అన్నారు.

చైనావాళ్లను తరిమివేసేందుకు ప్రభుత్వానికి ఇదమిత్థమైన కార్యక్రమం ఏదీలేదని మసాని విమర్శించారు.

విదేశీ వ్యవహారాలశాఖ బడ్జెట్ పద్దులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: విదేశీవ్యవహారాల శాఖ బడ్జెట్‌పద్దులపై లోక్‌సభ వచ్చేవారంలో చర్చ జరుపవచ్చునని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడు సభలోచేసిన ప్రకటన తెల్పుతోంది.

సమావేశాలు పార్లమెంటు కాంగ్రెసు పార్టీ కార్యవర్గ సభ్యులుకూడా కొంతమంది హాజరయ్యారు. డా. హరేన్ష్ మెహతాబ్ అధ్యక్షత వహించారు.

మిగతాదేశంతో కాశ్మీర్‌కు గల సంబంధం విషయంలో కొన్నివర్గాలవారు వ్యక్తం చేసిన ఆందోళన అనవసరమైనదనీ శ్రీధార్ పార్లమెంటు సభ్యులకు చెప్పినట్లు తెలిసింది.

రాష్ట్రంలో మత సామరస్యం ఎప్పుడూ ఉంటూనే ఉన్నదనీ, ఇకముందుకూడా ఉంటుందనీ ఆయన చెప్పారు.

పార్లమెంటు కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ శ్రీధార్‌కు కృతజ్ఞత తెల్పుతూ ఇలా అన్నారు: "మనమంతా సమైకంగా ఉన్నాం ముందుకూడాఅలాగేఉంటాం. ప్రసంగంలో ఏశక్తిమనలను విడతీయజాలదు."

ఢిల్లికి బక్షీ రాక

బక్షీగులామ్ మహమ్మద్ నేడు జమ్మూ నుంచి ఇక్కడకు వచ్చారు: ప్రత్యేకించి ఏశాఖకు సంబంధించిన కేంద్ర మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రితో సాయంత్రం సమాలోచనలుజరిపారు.

సదర్-ఇ-రియాసత్ డా. కరణ్‌సింగ్‌కూడా శ్రీ శాస్త్రిని కలుసుకున్నారు.

టెక్సాలో తుపాను

ఏడుగురి మృతి: 300 మంది నిరాశ్రయులు

విచిటాఫాల్స్, టెక్సాస్, ఏప్రిల్ 4: నిన్నరాత్రి ఈ పట్టణం తుపాను తాకిడికి లోనుకావటంతో ఏడుగురు మరణించారు. 300 మందికిపైగా నిరాశ్రయులైనారు. ఆస్తినష్టం 20 లక్షల డాలర్లని అంచనా. నేడు అత్యవసర సేవాదళాలవారు తమపని ప్రారంభించారు.

ప్రచండవాయువుల తాకిడికి పట్టణంలోని ఒక వెడల్పయిన బాట ముక్కలు ముక్కలుగా విడిపోయింది. తత్ఫలితంగా 69 మంది గాయపడ్డారు. 240 ఇళ్ళు నాశనమైనాయి. కార్లు, ఇళ్ళల్లోని సామానులు గాలిలో ఇంతెత్తున లేచాయి. కొన్ని సామాన్లు గాలిలో మైళ్ళదూరానికి కొట్టుకునిపోయాయి.

సమీపంలోని షెవర్డ్ విమానస్థావరంలో ఒక ఆశ్రయం కూలిపోవటంతో 300 మంది వైమానికులు కాస్సేపటివరకు తుపానులో చిక్కుకున్నారు.

నిరాశ్రయులైనవారికి భోజనవసతి సౌకర్యాలను కల్పించటానికి నేడు రెడ్‌క్రాస్ సుమారు 65 పట్టణబ్లాకులలో ఆశ్రయాలను నెలకొల్పింది.

వాషింగ్టన్ ఏప్రిల్ 4: అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి క్యూబా నిష్క్రమించింది.

పరిషత్‌లలో ఉపాధ్యాయుల ప్రాతినిధ్యం రద్దు

ఈ సంవత్సరమే పార్లమెంటులో శాసనం తీసుకొనివచ్చే సూచన

లక్నో, ఏప్రిల్ 5 : శాసన పరిషత్‌లలోని ఉపాధ్యాయ నియోజకవర్గాలు రద్దు కానున్నాయి.

ఈ విషయమై కేంద్రము రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాలను కోరినట్లు, ఉపాధ్యాయుల నియోజకవర్గాలను రద్దుచేయాలని అనేక రాష్ట్రాల అభిప్రాయంలో వున్నట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరిద్వారా తెలుస్తున్నది.

ఎగువసభల్లో ప్రత్యేక ప్రాతినిధ్యము పరిత్యజించినట్లు కనిపించడంలేదు.

ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్రాతినిధ్యమును రద్దుచేస్తూ వర్తమానసంవత్సరంలో కేంద్ర ప్రభుత్వము పార్లమెంటులో శాసనము తీసుకొని రాదలచినట్లు ఆ ప్రతినిధి చెప్పారు. ఈ కొత్తశాసనములో ఎన్నికల కమిషన్ అభిప్రాయాలను పొందుపరుస్తారు.

ఉపాధ్యాయుల నియోజకవర్గాలు రద్దు అయినప్పటికీ రాష్ట్రపరిషత్‌ల సంఖ్యాబలం తగ్గించబడదు. ఉపాధ్యాయుల స్థానాలను పట్టభద్రులకు పేరా పట్టభద్రులు, స్థానిక సంస్థల నియోజకవర్గాలమధ్య పంచగలరని తెలుస్తున్నది. ఉపాధ్యాయుల నియోజకవర్గ ముంగుండి ఎన్నికైన ప్రస్తుతసభ్యుల విషయం అధికారుల ఆలోచనలోవుంది. కొత్త శాసనము వచ్చినతరువాత కూడా వారు పరిషత్ సభ్యులుగావుండే అవకాశము వుంది.

శ్రీశైలంప్రాజెక్టు ప్రణాళికా సంఘం అనుమతి

హైదరాబాద్, ఏప్రిల్ 4 : ప్రణాళికా సంఘం శ్రీశైలం జలవిద్యుత్ పథక నిర్మాణానికి అనుజ్ఞ ఇచ్చినట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. 440 మెగావాట్ల పథకానికి రు 45.75 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.

పాలవాగు ప్రాజెక్టు

ఖమ్మంజిల్లా, మధిరతాలూకాలో పాలవాగు ప్రాజెక్టు నిర్మాణమునకు ప్రత్యక్ష, పరోక్ష ఖర్చులక్రింద రు 4,65,500 యిమంజూరు చేశారు.

హద్దులుమీరి చైనా నాయకుల ప్రవర్తన

"ఇజ్వెస్తియా" ఖండన: 'స్టాలిన్ ధోరణి'పై సుస్లోవ్ విమర్శ

మాస్కో, ఏప్రిల్ 5: చైనా నాయకుల విద్రోహకర చర్యలను, దుస్సాహసాన్ని సోవియట్ వార్తాపత్రిక "ఇజ్వెస్తియా" నిన్న ఖండించింది. వారు హద్దులుమీరి ప్రవర్తిస్తున్నారనికూడా విమర్శించింది.

చైనా విధానాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతకర్త శ్రీ మిఖైల్ సుస్లోవ్ ఖండించినమీదట పార్టీ వార్తా పత్రిక "ప్రావ్దా" కూడా సంపాదకీయం వ్రాసి చైనీయుల "పిడివాదాన్ని" "బూర్జువా దుస్సాహసాన్ని" ఖండించింది. ఇప్పుడు ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" చైనా నాయకుల ధోరణినిఖండిస్తూ సోవియట్ తదితరదేశాల కమ్యూనిస్టుపార్టీలపై శత్రుత్వం కట్టి విశ్వంభలంగా ప్రచారం సాగిస్తున్నారని, సోవియట్ ప్రజలపైవారి మహాసాధనలపైన "నిందలు దూషణలు చల్లుతున్నా"రని పేర్కొన్నది.

సోవియట్ పార్టీయింకా మౌనం వహిస్తే చైనా నాయకులు విద్రోహకర చర్యలు సాగించడానికి బెత్తం అందించినట్లవుతుందన్నది.

మాస్కో పెకింగ్ తీవ్రవివాదంలో కొత్త ఘట్టం సుస్లోవ్ ప్రసంగం ప్రారంభమైందని భావిస్తున్నారు. ప్రజాకోటికి అందివ్వడం నిమిత్తం ఆ ప్రసంగాన్ని కరపత్రాల రూపంలో ప్రచురించారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ఒక్కప్రాంతానికి పరిమితమవ్వడానికి రష్యా నిర్వహిస్తున్న కృషిపై 14 సోవియట్ రిపబ్లిక్‌ల కేంద్ర సంఘాలు, పెద్దవగరాల, పట్టణాల పార్టీలు చర్చించి ఏకగ్రీవంగా బలపరచినట్లు "టాస్" ప్రకటించింది.

"ప్రావ్దా ఖండన"

మాస్కో, ఏప్రిల్ 4: చైనా నాయకులపై సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక "ప్రావ్దా" నిశితమైన విమర్శలు చేసింది. విభేదాలను చైనా నాయకులు బుద్ధిపూర్వకంగా తీవ్రతరం చేస్తున్నారన్నది.

సామ్యవాద రాజ్యాల మధ్య అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు తేవడానికి రాజకీయ యుద్ధాన్ని పెకింగ్ ప్రారంభించిందన్నది.

"ప్రావ్దా" సంపాదకీయాన్ని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మిఖైల్ సుస్లోవ్ గత ఫిబ్రవరిలో పార్టీ సర్వసభ్య సమావేశంలో చైనా నాయకులపై చేసిన నిశిత విమర్శలు నిన్న ప్రకటించబడినవి. ఆ వెంబడినే నేడు "ప్రావ్దా" సంపాదకీయం వ్రాసింది.

చైనా నాయకులు సోదర పక్షాలపై తమ ప్రత్యేక అభిప్రాయాలను బలవంతంగా విధించ యత్నిస్తున్నారని "ప్రావ్దా" విమర్శించింది.

అనేక సమస్యలలో చైనా నాయకుల ట్రాట్స్కయిట్ వైఖరులకు దిగజారిపోయినారని, మార్క్సిస్ట్—లెనినిస్ట్ పార్టీలపై ట్రాట్స్కయిస్ట్ వద్దతులలో పోరాడుతున్నారని, వివిధ దేశాలలో తమ ఆనుయాయులను చేర్చి ముఠాలు తయారుచేస్తున్నారని అన్నది.

సరికొత్త విప్లవ సిద్ధాంతాలతో కమ్యూనిస్టు, జాతీయ ఉద్యమాలను స్వప్రయోజనానికి వినియోగించ యత్నిస్తున్నారన్నది.

కమ్యూనిస్టు నిర్మాణాలపై చైనా నాయకుల దాడిని సోవియట్ కమ్యూనిస్టులు ఎన్నటికీ సహించజాలరని హెచ్చరించింది కూడా.

కేంద్రసంఘ కార్యదర్శి ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 4: "కమ్యూనిజం నిర్మాణం అనే ఒక గొప్పలక్ష్యంమీద ముమ్మరమైనదాడి జరుపుతున్నారు కాబట్టి, చైనా నాయకుల కార్యకలాపాల పట్ల ప్రస్తుతపరిస్థితులలో మౌనంవహించే వీలులేద"ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం కార్యదర్శులలో ఒకరైన శ్రీ లియోనిడ్ ఇల్ ఇచేవ్ ఇక్కడ వ్యక్తంచేశారు.

"పెకింగ్ నేరుబాటు దారులకు తగినసమాధానం చెప్పవలసిన సమయంవచ్చింద"నికూడా శ్రీ ఇల్ ఇచేవ్‌మాస్కో కమ్యూనిస్టుపార్టీ మహాసభకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నట్లు సోవియట్ అధికారవార్తాసంస్థ టాస్ తెలియజేసింది.

"చైనా నేరుబాటుదారులనుంచి, జాతీయవాదులనుంచి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సమైక్యతను రక్షిస్తున్న మార్క్సిస్టు—లెనినిస్టు పక్షాలు" అత్యధిక సంఖ్యాబలంతో సోవియట్ కమ్యూనిస్టుపార్టీని సమర్థిస్తున్నట్లు మహాసభ చర్చలలో విదితమైందని కూడా ఈ వార్తాసంస్థ తెలియజేసింది.

మావోను స్టాలిన్

మాస్కో, ఏప్రిల్ 4: స్టాలిన్ తన సమాధియందు "ఆరాధ్య దేవుడైనట్లు" మావో కూడా యివ్వడు ప్రపంచ కమ్యూనిస్టులచే కొలవబడడానికి మావో వీరారాధన తత్వాన్ని చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రచారం చేస్తున్నదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రముఖ నాయకుడు ఒక నివేదికలో పేర్కొన్నట్లు నిన్న వెల్లడయింది.

చరిత్ర చరిత్రచరణం కాదంటూ రెండవసారి జరిగినది కేవలం "ఫార్సు" అవుతోందని ఆయన హెచ్చరించారు.

మార్క్సిజంకు, లెనినిజంకు వ్యతిరేకమైన వీరారాధన తత్వాన్ని కమ్యూనిస్టు ఉద్యమం తిరిగి తలయెత్త నివ్వదని చైనా నాయకులు గ్రహింతురుగాక అని అన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమానికి, వీరారాధన తత్వానికి పొత్తు కుదరదని మన్నస్పష్టంచేశారు.

హంగరీ సమర్థన

బుడాపెస్ట్, ఏప్రిల్ 4: సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ నేడిక్కడ ముప్పైగంటల పాటు సాగిన సైనిక విన్యాసాన్ని తిలకించారు; చైనాతో వివాదంలో రష్యానే బలపరుస్తామనే హంగరీ రక్షణమంత్రి హామీ అలకించారు.

సోవియట్ సైనికులు హంగరీని శత్రువిముక్తంచేసి 20 సంవత్సరాలయిన సందర్భంలో పారోస్ స్క్వేర్‌లో జరిగిన ఈ విన్యాసంలో 2000 మంది పాయుధ దళ సభ్యులు పాల్గొన్నారు. వేడికను హంగరీ ప్రధాని శ్రీ జానోస్ కదార్, సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అలంకరించారు. 30 వేల మందికిపైగా ప్రజలు వుత్సవాన్ని తిలకించారు.

చైనా అల్బేనియా, యుగోస్లావియా కూటాలలో సుమారు 14 సోషలిస్టు రాజ్యాల పతాకాలు, చిహ్నాలు ఈవరకు స్టాలిన్ విగ్రహం వున్నచోట అలంకరించబడినవి, మార్క్స్, ఏంజిల్స్, లెనిన్ భారీ చిత్రపటాలను స్క్వేర్‌కు ఎదురుగా వున్నచోట కట్టారు.

మార్చి పన్నెండుముందు హంగరీ రక్షణ మంత్రి జనరల్ లాజోస్‌జెగె మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మికోద్యమంలో విచ్ఛిన్నకర చర్యలను ఖండిస్తూ హంగరీ కమ్యూనిస్టు పార్టీ ఇటీవలచేసిన ప్రకటనను హంగరీ సైన్యం పూర్తిగా సమర్థిస్తున్న దన్నారు.

నిన్న పార్టీ తీర్మానం ప్రకటించబడింది. చైనా నాయకుల విచ్ఛిన్న కరధోరణులను, దుస్సాహసాన్ని తీర్మానం ఖండించింది.

చెకోస్లోవేకియా కార్యదర్శి విమర్శ

ప్రాగ్, ఏప్రిల్ 4: చైనా కమ్యూనిస్టు పార్టీ అనుసరిస్తున్న విధానాలను చెకోస్లో

(2-వ పేజీ చూడుడు)

లావోస్ స్వాతంత్ర్యం రక్షణ: చైనాతో డ్వాటుకు

వర్గప్రకటనలు

అమ్మకము

వరంగల్ రైల్వేస్టేషను కెదురుగ పారిశ్రామిక ప్రాంతమందు, అనేక ఫ్లాట్లలోను, ప్రహారీగోడలోను, గోడవుమీదుగల 25,000 చ. గ. భూమి అమ్మబడును. వివరములకు: జి. ఎం. హన్సన్, ఫోను:34248, పోలీస్ టౌన్ కెదురుగ, సిల్వర్ హైదరాబాదు లేక రూం. నెం. 1, ఆనంద్‌లాడ్జ్, హనుమకొండ వారికి వ్రాయగోరడమైనది.

వర్గ ప్రకటనలు

రైను ఒకటికి వార్డీ ... రు. 1-25
కనీసపు వార్డీ ... రు. 5-00

వివరములకు :
మేనేజర్, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రప్రదేశ్ సర్వీస్‌కమీషన్ పరీక్ష పేపర్లు జవాబులతో వెల 3-50 రైల్వేసర్వీస్ కమీషన్ పరీక్షపేపర్లు జవాబులతో వెల రు 3/- పోస్టేజి ఉచితము. న్యూస్ బుక్ డిపో-రాజమండ్రి-2.

లోహియా విదేశయాత్ర: 16 వ తేదీన ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 : సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్‌లోహియా ఏప్రిల్ 16 వ తేదీన అమెరికా, తదితరదేశాల పర్యటనకు న్యూఢిల్లీనుండి బయల్దేరనున్నారు.

'ప్రాచ్య నాగరికతా తత్వం' గూర్చి ఉపన్యసించటానికి డాక్టర్ లోహియాను అరిజోనా విశ్వవిద్యాలయం ఆహ్వానించింది. ఆయన భారతవిదేశ ఆర్థికవిధానాలను గురించి కూడా అక్కడ ఉపన్యసిస్తారు.

ఆయన అమెరికాలో రెండువారాలు ఉంటారు. తర్వాత మెక్సికో, గ్రీసు, టర్కీ, ఇరాన్‌లను సందర్శిస్తారు.

అమెరికా వెళ్లేదారిలో ఆయన తాయ్‌లెండ్, కంబోడియా, సియత్నాం, ఫిలిప్పీన్స్, ఆస్ట్రేలియా, హవాయ్‌లను కూడా సందర్శింపనున్నారు.

RAILWAY SERVICE COMMISSION
CALCUTTA.

EMPLOYMENT NOTICE No. 1/64—65

Applications are invited for the undermentioned posts:—

Category No.	Post	Division	No. of Vacancies SC	ST	Others	Total
8:	Stenographers	Headquarters(SE)	8	6	27	41
		Khargpur	4	2	12	18
		Adra	3	3	11	17
		Chakradharpur	2	1	5	8
		Bilaspur	1	1	4	6
		Nagpur	2	2	3	7
		Khurda Road	2	1	7	10
		Waltair	1	1	3	5
		Anywhere on S.E. Railway	3	2	14	19
			26	19	86	131

(Candidates may apply for all the Divisions in one application from indicating the order of preference.)

Category No.	Post	Division	No. of Vacancies SC	ST	Others	Total
9:	Stenographers	Headquarter(EK)	4	2	14	20
		Howrah	5	1	x	6
		Sealdah	4	x	x	4
		Kancharapara	1	x	4	5
		Jamalpur	x	1	8	9
		Asansol	6	7	8	21
		Dhanbad	2	1	11	14
		Danapur	1	x	1	2
			23	12	46	81

(Candidates may apply for all the Divisions in one application from indicating the order of preference.)

NOTE: If suitable Scheduled Caste & Scheduled Tribe candidates are not available, 'Others' will be considered for Categories No. 8 & 9.

SCALE: Rs. 130-5-160-8-200-EB-8-256-EB-8-280-10-300/-(AS)

AGE: 18 to 28 years. QUALIFICATIONS: (a) Matriculation or equivalent. (b) Minimum speed 80 words per minute in Shorthand and 40 words per minute in Typewriting. Candidates will be required to appear in written examination (English Grammar and Composition), practical test and interview. Those qualifying at a speed of 100 words per minute and 120 words per minute will be given 2 & 4 advance increments respectively in the Scale. Free passes will be given to all candidates to cover their second journey when written and practical tests including interview are held within an interval exceeding five days. Women candidates are equaly eligible and are invited to apply.

(1) Applications on the prescribed form of any of the Railway Service Commission, duly filled in English, should reach the Secretary, Railway Service Commission, Calcutta-14, before 5-30 P.M. on 2-5-64. Candidates should superscribe the name of the post and category No. for which they are applying, on the envelope containing their applications. Applications from persons already in Government service, permanent or temporary, sent through proper channel must reach the Commission within the closing date (i.e. 2-5-64). If they apprehend delay in routing their applications through their departments, they may send applications direct but they will be admitted to the Written test/interview only on production of a "No Objection Certificate" from their employers. (2) Applications not correctly filled in all respects and not accompanied by attested true copies (showing designation and bearing the Office stamps of the attesting authority) of the certificates in support of age, qualifications, experience, mark sheets of all examinations passed etc., as stated in the applications, are liable to be rejected. (3) Upper age limits (all age limits must be satisfied on 1-5-64) relaxable, except where otherwise specified (a) by 5 years for Scheduled Caste/Scheduled Tribe candidates, (b) by 5 years for candidates of the former French settlements in India, educated through French medium, (c) Upto 40 years for Reservists, (d) by 3 years in the case of Indian Citizens repatriated from Ceylon (e) by 3 years for residents of the former Portugese territories of Goa, Daman & Diu in India, (f) for War service candidates, upto the extent of War service and subsequent Military service, (g) for serving Class III and Class IV Railway employees (excluding Casual labourers) to the extent of regular service subject to a maximum of 3&10 years respectively (NO RELAXATION FOR DISPLACED PERSONS). (4) A passport size RECENT photograph must be pasted on the right hand side bottom corner of page 1 of the application form. (5) APPLICATION FORM is obtainable from important Railway stations on payment of Rupees Two (0.50 nP. for Scheduled Castes & Scheduled Tribes). It can also be had by Registered Post on remittance of Rs. 2-90 nP by Money Order only, (Rs. 1-40 nP for 0.50 nP form), to the Secretary, Railway Service Commission, Calcutta-14. Remitter must furnish his complete address on Money Order coupon in bold letters. The Commission do not, however, accept any responsibility for delay in receipt of Application form by the applicant. (6) A self-addressed 0-15 nP stamped envelope should be sent with the application for despatching the results of the selection. Postal stamp should not be affixed on the printed card, if any, attached to the application form. In the case of Hindi speaking areas, the address on the envelope may be written in Hindi. (7) In the case of Scheduled Castes/Scheduled Tribes, qualifications are relaxable at Commission's discretion. (8) For distances above 24 K. M. free passes will be issued to Scheduled Caste & Scheduled Tribe candidates for journeys to appear in the examination/interview and back for all categories (9) In addition to pay in the scales indicated against each category of posts, candidates will be entitled to Dearness, House Rent and Compensatory allowances, free medical attendance and Railway Passes etc., as admissible under the rules. (10) Candidates will be required to appear in Written test/Practical test followed by interview.

భారత్-అమెరికా సంబంధాలు

పత్రికలు, పార్లమెంటుల్లో వ్యక్తమయ్యే భావాలు చూచి నిస్పృహ పనికిరాదని చెస్టర్ బౌల్సు సలహా

అస్సాంలో పరిశ్రమల స్థాపనావకాశములు

పారిశ్రామిక వేత్తలకు గవర్నరు శ్రీ మేధీ విజ్ఞప్తి

మద్రాస్, ఏప్రిల్ 5: "దేశానికి ఖాద్యాన్న సరిహద్దులోవున్న అస్సాము రాష్ట్రములో పరిశ్రమలను వృద్ధిచేయుటకు లోచ్చడవలసిందిగా" మద్రాస్ గవర్నరు శ్రీ బిషన్ నారాయణ్ మేధీ మద్రాస్ పారిశ్రామిక వేత్తలకువిజ్ఞప్తి చేశారు. అస్సాంలో రక్షణశక్తి పెంపొందించి ప్రజలకు వినియోగపడే ఖనిజసంపద అపారముగా వుందని ఆయన అన్నారు.

నిన్న సాయంత్రము నగరములోని ప్రముఖులు కొంతమంది కలిసి శ్రీమేధీ గౌరవార్థము మైలాపూర్ 'ఉడ్‌లాండ్'లో విందు ఏర్పాటుచేశారు, మంత్రులు, న్యాయమూర్తులు, ప్రముఖ వ్యాపారస్తులు విందుకు వచ్చినవారిలో వున్నారు.

త్వరలోనే పదవినుండి విరమించనున్న శ్రీ మేధీ ఇలా చెప్పారు: "మద్రాస్ గవర్నరు పదవిని ఒక అన్యష్టంగా భావిస్తున్నాను. దక్కటి ఈ సమావేశము ఏర్పాటుచేసి మీ అందరిని ఆశీర్వచనములుపొందే అవకాశముకల్పించినందుకు అతిథ్య సంఘానికి కృతజ్ఞతలెలుపుతున్నాను. పత్రికలు నాగురించి చెప్పిన మంచి మాటలకు వారికికూడా కృతజ్ఞత తెలుపుతున్నాను' అస్సాంలోగాని, మరెక్కడ నా ఏ పదవిలోనైనా ఏమైనా సేవచేసివుంటే మీ అందరి సద్భావ సహకారములే కారణమని నా అభిప్రాయం నేను చేసింది ఏమీలేదు. క్రమశిక్షణ ద్వారా వింత సాగించవచ్చునో మద్రాస్ వల్ల తెలుస్తుంది. ఇక్కడికి వచ్చినతరువాత అనిక విషయాలను తెలుసుకోగలిగాను. రాష్ట్రము అన్నిరంగాలలో ఎల్లా అభివృద్ధి అయిందీ మీకందరికి తెలుసును' అస్సాం రాష్ట్రము ఈశాన్య సరిహద్దుల్లో అతి కీలకమైన స్థానములో వున్నది. చైనా దురాక్రమణవల్ల, పాకిస్తాన్ దుష్టబుద్ధివల్ల అక్కడ అనేక సమస్యలు ఏర్పడినవి. అస్సాంలో ప్రజలకు ఉపయోగించే ఖనిజసంపద అపారముగావుంది. ఆ సంపదను ప్రజల వినియోగానికి అందుబాటుచేసి రక్షణ శక్తిని పెంపొందించవలసిందిగా మద్రాస్‌లోని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తిచేస్తున్నాను."

ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం అధ్యక్షోపన్యాసంలో ఇలా చెప్పారు: "ఈవిందు సమావేశము ఏర్పాటుచేసినందుకు సంతోషాన్ని అభినందిస్తున్నాము. అధ్యక్షత వహించవలసిందిగా కోరినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను. నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు స్వర్గీయ గోవింద వల్లభపంత్ శ్రీ మేధీ మీకు గవర్నరు అవుతారని చెప్పాను. మంచిదని, ముఖ్యమంత్రి కూడా తప్పకుండా అంగీకరించగలరని అన్నాను. తిరిగివచ్చి శ్రీ కామరాజుకు ఆ విషయం చెప్పినప్పుడు ఆయన సంతోషముగా అంగీకరించారు. అస్సాం వెళ్లినప్పుడు కామాక్షీదేవాలయాన్ని సందర్శించాలనుకున్నాము. ఏడుమైళ్ళ ఘాట్ రోడ్డుమీద వెళ్లాలి. ఎల్లాగా అనుకుంటూ వుండగా శ్రీ మేధీ కారులో తీసుకొనివెళ్లి దర్శనము చేయించారు. అప్పుడే వారి సద్భావము వెల్లడి అయింది. శ్రీ మేధీ ఆదర్శ ప్రాయమైన గవర్నరు. ఆరు సంవత్సరాలుగా ఆయన ఈ రాష్ట్రానికి సలహాదారుడుగా ఎంతో సహాయకారిగా వున్నారు. గవర్నరు పదవి అవసరము అనే అభిప్రాయంతో నేను ఏకీభవించను. వారు నిర్వహించవలసిన బాధ్యతలు కొన్ని వున్నాయి. ప్రభుత్వము, గవర్నరు మధ్య సామరస్యము చెడకుండా ఆయన ప్రభుత్వవ్యవహారాల్లో అత్యంత ఆసక్తిని చూపించి వ్యవహరించేవారు."

ప్రధాన న్యాయమూర్తి శ్రీ రామచంద్ర అయ్యర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యము వచ్చినప్పటినుండి అనేకమంది ప్రయోజనాలు పారిశ్రామికవేత్తలు దేశాన్ని బాగుపరచవలసిన బాధ్యత వున్నదని అన్నారు.

"దేశం బాగుంటే పరిశ్రమలుకూడా బాగుంటాయి. గవర్నరు ప్రభుత్వానికి చిన్నాము. పరిపాలన ఎంతతక్కువగావుంటే అంత మంచి ప్రభుత్వము అవుతుంది. సంఘటనలులేకుండా సాఫీగా సాగితే విజయవంతమైనట్లే అనుకోవాలి. శ్రీ మేధి హయాం ఎల్లాంటి సంఘటనలు లేకుండా సాఫీగా నడచింది. శ్రీ మేధి పరిపాలనా దక్షులు. 1958 లో ఇక్కడికి వచ్చినప్పటి నుండి ఆయన మనలో ఒకరైపోయారు."

శ్రీ రాజా సర్ ముత్తయ్యచెట్టియార్ మాట్లాడుతూ మామూలు వ్యవధికంటె ఎక్కువకాలము, అందులో అనిర్ణీతముగా గవర్నరుగా వుండటమే గొప్పవిశేషమని అన్నారు. గవర్నరుగా ఇక్కడికి రాకముందు శ్రీ మేధికి రాజకీయవేత్తగా మంచిపేరు వుందనీ మద్రాసుకు వచ్చేముందే ఏమిచేయాలో, ఎలా వ్యవహరించాలో బాగా ఆలోచించుకొనే వారు. ఇక్కడికి వచ్చివుంటారని అన్నారు.

శ్రీయుతులు ఎ. ఎల్. శ్రీనివాస్, డి. డబ్ల్యు. లా, సి. సి. కొఠారి, బషీర్ ఆహమ్మద్‌సయ్యద్ శ్రీ మేధి గుణగణాలను ప్రశంసిస్తూ మాట్లాడారు.

ప్రారంభంలో ఆతిథ్యసంఘం తరపున శ్రీ ఎల్. ఎం. డపే గవర్నరుకు స్వాగతము చెప్పారు. శ్రీ వి. ఎంబెరుమనార్ చెట్టి వందన సమర్పణ చేశారు.

రేఖా రక్షామందిర్

మద్రాసు, ఏప్రిల్ 4: గూనూరు వాస్తవ్యులు, మైకా వ్యాపారస్తులు అయిన శ్రీ అద్దాలెడ్డి వెంకట రామారెడ్డిగారు రేఖా రక్షామందిర్ స్థాపించి, ప్రముఖ పురగణంలో ఒకవిద్యాన్ని నిర్మించడానికి తమ సన్నాహాలు చేస్తున్నారు. ప్రొడ్యూసర్ శ్రీ సిద్దారెడ్డి వెంకట రామారెడ్డి.

హైదరాబాద్, ఏప్రిల్ 4: "భారత-అమెరికా సంబంధాలనుగూర్చి వార్తాపత్రికలలోను, పార్లమెంటులోను, అమెరికా కాంగ్రెసులోను వ్యక్తమయ్యే ఎగుడుదిగుడు భావాలను చూచి ఉబ్బిపోవడముగాని, నిరుత్సాహపడటముగాని కూడదని భారత దేశంలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్సు అన్నారు.

కాలక్రమమునభారత-అమెరికా సంబంధాలు ఒకరి నొకరి చరిత్ర, సంస్కృతిని, ఆర్థిక రాజకీయ ప్రయోజనాలను ప్రజలు అర్థము చేసుకొనడము పై ఆధారపడి వుంటుందని ఆయన చెప్పారు.

అమెరికా అధ్యయన కేంద్ర స్థాపనోత్సవము ఆరిజోనా జరగ స్వయంగా ఇవ్వవలసిన ప్రసంగములో ఈ భావాలను శ్రీ బౌల్సు వెల్లడించారు. స్వయంగా రాజాలకపోయినందున రాయబారి ఉపన్యాసమును అమెరికా రాయబారి కార్యాలయ సంస్కృతీ వ్యవహారాల ఉద్యోగి చదివారు.

ఆ ఉపన్యాసములో శ్రీ బౌల్సు ఇలా చెప్పారు. "ఇలా ఒకరినొకరు అర్థము చేసుకోవడము భారతదేశము గూర్చి అమెరికనులు అమెరికా గూర్చి భారతీయులు పరిశోధనతో ప్రారంభము కావలసివుంటుంది. మన ప్రభుత్వాలు, విద్యా సంస్థలు శాయశక్తులా ఈ కృషిని దోహదము చేయాలి. ఈ సందర్భములు వ్యక్తిగతముగాను ఉద్యోగ రీత్యాను నేను చేయగల్గిన సహాయం అంతాచేస్తాను. అమెరికా, భారతదేశాలలో ఆలోచన అర్థములేని వద్దతుల్లో సాగినప్పటికీ మనము వ్యవహారాలను సాగించుకొని పోతూనేవున్నాము. అమెరికాధనిక వాదుల దేశము, భారతదేశము సోషలిస్టు దేశము అనేవి ఈ అర్థరహితమైన భావాల క్రిందకు వస్తాయి. అమెరికాలో రైలుమార్గాలు, రోడ్లు, కాలవలు, విమానమార్గాలు, అనేక ప్రజోపకరమైన సంస్థలు ప్రభుత్వము నిధులతోనే ఏర్పాటు అయినవి. కొంతమంది భారతీయులు అమెరికాను "భ్రాతికవాదిగా" వర్ణిస్తూవుంటారు. ఆదాయంలో నిగులను, తీరిక, సాంస్కృతిక పురోభివృద్ధికి అవకాశాలుగల సమాజమును 'భ్రాతికవాదము' అంటే ఆక్షేపించవలసిన అవసరమేమిలేదు. అమెరికా అంటే హాలీవుడ్ తారలు, విడాకులు, బాలనేరస్థులదేశము అని కొంతమంది భావిస్తే, భారతదేశమును గారడీలు, పాములవాళ్లు, సన్యాసులువుండే దేశముగా కొంతమంది భావించవచ్చును. అతిశయోక్తుల వల్లవానిని సరిదిద్దవలసిన అవసరము, ప్రాముఖ్యము ఏమీ లేదు. ఇది సులభమైన పని కాదు. మూఢనమ్మకాలు వాటంతట అన్వేనాశనమౌతాయి. పూనాలోని అమెరికన్‌సంస్థ, హైదరాబాద్‌లోని సంస్థలు విద్యాభివృద్ధికి ఆధారభూతమైన ప్రాతిపదిక పరిశోధనా సామగ్రిని సమకూర్చగలవని ఆశిస్తున్నాము."

చైనా ప్రవర్తన ఇజ్వెస్తియా విమర్శ

(1 వ పేజీ తరువాయి)

నేటియా కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం కార్యదర్శి శ్రీ వ్లాడిమిర్ కొషీలేవంగ ఖండించారు.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేస్తామని చైనానాయకులు ప్రయత్నిస్తున్నట్లు ఆయన విమర్శించారు.

తూర్పుజర్మనీ కమ్యూనిస్టు పార్టీ ఖండన

బెర్లిన్ (తూర్పు), ఏప్రిల్ 3: అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో లోపాలకు తెస్తున్న చైనానాయకుల కార్యకలాపాలను తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ తాలూకు కేంద్ర సంఘం ఖండించింది. సంఘం రెండు రోజుల సమావేశమై చైనీయుల కార్యకలాపాలను ఖండించినట్టు తూర్పుజర్మనీ అధికార వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ నమస్యపై కేంద్ర సంఘం తన పొలిట్‌బ్యూరో సమర్పించిన నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించింది. శ్రీ క్రుశ్చేవ్ నాయకత్వంలోని రష్యాపార్టీ, తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీలమధ్య ఉన్న సమైక్యత అచంచలమైనదని సంఘం ప్రకటించింది.

ఐక్యతధోరణి ఇదేనా? రష్యాకుప్రశ్నయ్యప్రశ్న

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: చైనా నాయకుల వైఖరిపై సోషియట్ కమ్యూనిస్టు సిద్ధాంతకర్త సుస్లావ్ విమర్శపై భారత కమ్యూనిస్టుపార్టీ వామవర్గ నాయకుడు శ్రీ ఎస్. అనవవున్నయ్య వేడికడ్డ వ్యాఖ్యానిస్తూ సోషియట్‌రష్యా, గొప్ప కమ్యూనిస్టు పార్టీకది యేమి సువత తెచ్చేదికాదనిఅన్నారు.

"ఉత్తమమైన సర్వ లక్షణాలేమీ అందులో కన్పించలేదు. చైనా కమ్యూనిస్టుపార్టీపై మరికొనీళ్ళు చల్లినట్లున్నది. సోషియట్ కమ్యూనిస్టుపార్టీ కనుక ఈవిధంగా ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలో ఐక్యత సాధించాలనుకొంటే చరిత్రనుంచి వారు గుణపాఠాలేవీ నేర్చుకోలేదనే చెప్పవలసి వస్తుంది" అని శ్రీ అనవవున్నయ్య అన్నారు.

భారత్ అనుసరిస్తున్న పారిశ్రామిక విధానం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుని ఆరోపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: ప్రభుత్వం భారత దేశంలోని, విదేశాలలోని పెద్ద వ్యాపారస్తులకు లాభదాయకమైన పారిశ్రామిక విధానాన్ని అనుసరిస్తున్నదని నేడు లోక్ సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ దీనేన్ భట్టాచార్య ఆరోపణ చేశారు.

పరిశ్రమల మంత్రిత్వశాఖ గ్రాంటులకు సంబంధించిన పద్దులపై చర్చను ప్రారంభిస్తూ ఆయన పెద్ద పారిశ్రామిక వేత్తలు వివరేతమైన లాభాలు కొడుతున్నారని, చిన్న పరిశ్రమలవారు వాటిని నడపటానికి సైతం ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.

స్థానిక యువకులకు, శరణార్థులకు ఉద్యోగాలు కల్పించటానికి పశ్చిమ బెంగాల్‌లో ఒక వరుస పరిశ్రమలను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఒరిస్సాలో ప్రభుత్వ రంగంలో ఒక సిమెంటు ఫ్యాక్టరీని నెలకొల్పాలని శ్రీ ఆర్. ఉలాకా (కాం—ఒరిస్సా) కోరారు.

పెక్కు చైనా నగరాల్లో ప్రభుత్వ వ్యతిరేకత

గెరిల్లా విధ్వంసక కార్యకలాపాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: చైనాలో ప్రభుత్వ వ్యతిరేకోద్యమం పెద్దపెట్టున చెలరేగుతున్నట్లు పాశ్చాత్య నగరాలకు అందుతున్న వార్తలు పేర్కొంటున్నాయి.

దేశంలోని వివిధ ప్రాంతాల్లోను అల్లర్లు ప్రారంభమైనాయనీ; యీ ఆందోళన గెరిల్లా చర్యలు మొదలుకొని, ఆసంతుష్టులైన కార్మికులు "మావ్ సే టుంగ్ పతనంవాలి" అని నినాదాలుచేస్తూ ఉధృతంగా అల్లర్లకు దిగుతున్నంతవరకు సెక్యూరిటీల్లో కొనసాగుతున్నదనీ యీ వార్తలు వెల్లడిస్తున్నాయి.

ఈ ఆందోళనకు వెయ్యిరు చైనాలోని యూనాన్ ప్రధాన కేంద్రంగా ఉన్నదని లండన్ పత్రిక సండే టెలిగ్రాఫ్ ప్రకటించిన ఒక వార్తనుబట్టి తెలుస్తున్నది. ఆ రాష్ట్రంలో 400 మంది గెరిల్లాలు చెంరేగి ప్రభుత్వం కలుగజేస్తున్నట్లు రాష్ట్ర ఉపగవర్నర్, ఒక ప్రకటనలో అంగీకరించారని యీ వార్త వ్రాసింది. ఈ గెరిల్లాలు సైన్యంలోని మాజీ సభ్యులైనట్లు తెలియవచ్చింది.

కాంటన్‌లో గెరిల్లాలు ప్రభుత్వ వ్యతిరేక కరపత్రాలు సంచిపెట్టినట్లు ఒక పబ్లిక్ హాల్‌వద్ద రెండు బాంబులను గిరవాటువేసినట్లు 'హాంకాంగ్ టెలిగ్రాఫ్ స్టాండర్డ్' వార్త 30 సంచికలో వ్రాసింది. ఈసంఘటనలు జనవరి 6 న జరిగినట్లు. తిరిగి ఫిబ్రవరి 28 న యూనాన్‌లో ఒకగ్రామం, బాంబుదాడులకు గురయినట్లు తెలుపబడ్డది. ఇంకా అమోయ్, ఫోచౌ, మొదలైన అనేక పట్టణాల్లోను, నగరాలను యీ విధమైన ప్రభుత్వం వ్యతిరేక కార్యకలాపాలు ఉధృతంగా సాగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

సింకియాంగ్, యూనాన్, షాంగ్—హై, కోస్తా రాష్ట్రాలైన క్యాన్‌టుంగ్, ఫూకిన్ చెకియాంగ్‌లాంటి కార్మికశక్తులు పటిష్ఠంగా ఉన్న ప్రాంతాల్లోను గూడా అల్లర్లు చెలరేగాయని యీ వార్తలు సూచిస్తున్నాయి.

అంతర్గ్రహయానానికి రష్యా ప్రయత్నం

మజిలీ కక్ష్యకు ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, ఏప్రిల్ 3: దూరమార్గాల్లోని అంతర్గ్రహయానాలకు ఒక విధానాన్ని రూపొందించటంకోసం రష్యా, అనేక అంచెలతోగూడిన ఒక రాకెట్‌ను ప్రయోగించినట్లు 'టాస్' ప్రకటించింది. ఈ రాకెట్‌ను ఒక ఆటోమాటిక్ స్టేషన్‌గూడా జోడించబడ్డది.

ఉత్తమతరగతికి చెందిన యీరాకెట్ తుది దశలో, మజిలీకక్ష్యగా వ్యవహరించబడే ఒక మధ్యస్థకక్ష్యకు ఒక భారీ ఉపగ్రహాన్ని చేరవేసిందనిగూడా 'టాస్' పేర్కొన్నది.

రాష్ట్ర స్వతంత్ర పార్టీ సమావేశము

ఏలూరు, ఏప్రిల్ 4: జిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ కొమ్మాలెడ్డి బావయ్య ఇలా వ్రాస్తున్నారు: ఈ నెల 10, 11 తేదీలలో ఇక్కడ జరుగనున్న రాష్ట్ర స్వతంత్రపార్టీ సమావేశమును మే 2, 3 తేదీలకు వాయిదా వేయడమైనది. రాజాజీ, శ్రీ రంగాగార్ల సలహాపై వాయిదా వేయడమైనది.

క్రీడారంగం

విద్యాసంస్థలకు విధిగా ఆటస్థల వసతి

చతుర్థ ప్రణాళికలో 7½ కోట్ల కేటాయింపునకు అభ్యర్థన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ప్రతి విద్యాలయానికి ఒక్కటి ఆటస్థలం విధిగా వుండేందుకు అవసర చర్యలు తీసుకోవలసిన అగత్యాన్ని రెండవ అఖిలభారత క్రీడా మహాసభ నేడిచ్చట విశద పరిచింది. సంపూర్ణ సమగ్ర విద్యకు ఇది అవసరమనే అభిప్రాయాన్ని అది వ్యక్తపరచింది కూడా.

మూడురోజులపాటు జరిగిన మహాసభ నేటితో సమాప్తమైనది. క్రీడావ్యాప్తికి సాకర్యాలు కల్పించడం గురించి ఈ మహాసభలో ప్రధానంగా చర్చించారు.

పాఠశాలలలోను, తళాశాలలలోను క్రీడాస్థల వసతులు, క్రీడా సామగ్రి లేకపోవడం క్రీడలలో ప్రావీణ్య పతనానికి ఒక ముఖ్య కారణమన్నది. పాశ్చాత్య రాజ్యాలలో క్రీడా ప్రమాణాలను, ఇప్పటి ప్రమాణాలకు అందటి వ్యత్యాసానికికూడా ఒకకారణం యిదేనన్నది.

పై వసతులకుగాను చతుర్థ ప్రణాళికలో కళాశాలలకు ఒకటిన్నరకోటి రూపాయలు, పాఠశాలలకు ఆరుకోట్ల రూపాయలు ప్రత్యేకించాలని సిఫారసుచేసింది. క్రీడా కార్యక్రమాలకు అవసరమైన భూమిని శీఘ్రతగా స్వాధీనపరచుకొనవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

భారత్‌పై యుగోస్లావ్ జట్టు గెలుపు

టేబుల్ టెన్నిస్ టెస్ట్ పరంపర ఫలితం

మద్రాసు, ఏప్రిల్ 4: నేటి పాయంకాలమిక్కడ సెయింట్ మేరీస్ హాలులో జరిగిన మూడవ టెస్ట్ పోటీలో యుగోస్లావియా భారత్‌ను 3-1 మ్యాచ్‌లలో ఓడించి టెస్ట్ పరంపరలో అంతిమవిజయం చేజట్టింది.

ఇప్పటికి మూడు టెస్ట్‌పోటీలు జరగగా మూడింటినీ యుగోస్లావియా గెలుచుకొన్నది. ఇంకా రెండు హైదరాబాద్‌లోనూ, ఢిల్లీలోనూ జరుగవలసివున్నవి. వాటి ఫలితం ఏమైనా యుగోస్లావియాకే అంతిమవిజయం దక్కినట్లయింది.

మూడవ టెస్ట్ పోటీ ఫలితమిది: (యుగోస్లావియనుల పేర్లను మొదట ఉదహరించడమైనది):

వెకో; ఖాడ్జి-22-20, 21-19.
హెర్బర్ట్; నోరా: 21-13, 17-21, 22-20 పాయింట్లతో ఓడించారు.
వెకో, హర్బర్ట్, వోరా, ఖాడ్ 18-21, 21-15, 21-19.
వెకో: వోరా 21-10, 23-21.

కొత్తరకం క్రికెట్ బంతులు

లండన్, ఏప్రిల్ 4: క్రితం సంవత్సరం బ్రిటన్‌లో వినియోగంలోకి వచ్చిన కొత్తరకం క్రికెట్‌బంతి కొన్ని క్రికెట్‌వర్గాలను కలకలపరచుచున్నది.

ఈ బంతిని ఒక ప్రత్యేకపు సొల్యూషన్‌లో పాలిష్‌చేస్తారు. ఎంతకాలమైనా ఆ నిగనిగ వుంటుంది. అది ఫాస్ట్ బౌలర్‌లకు సహాయకారి.

మంచుప్రభావం బాగా వుండే ఇంగ్లండులో ఈ మధ్య ఫాస్ట్ బౌలింగ్ ప్రాధాన్యం పెరుగుతున్నది. భారత్, పాకిస్తాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు ఇది అంత ఆకర్షణీయమైనదికాదు. ఆస్ట్రేలియాలోనే ఈ బంతి తయారు చెయ్యబడింది.

బంతి వినియోగంలోని మంచి చెడ్డలపై ఎస్. సి. సి. వివేదిక సేకరిస్తున్నది.

అబ్దుల్లాతో మాస్టర్ తారాసింగ్ చర్చలు

విడుదలవల్ల మేలు కలుగుతుందని వెల్లడి

జమ్మూ, ఏప్రిల్ 4: అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ జైల్లోషేక్ మహమ్మద్ అబ్దుల్లాను కలుసుకుని ఆయనతో సుమారు 75 నిముషాలసేపు మాట్లాడారు.

అబ్దుల్లా విడుదల దేశశ్రేయస్సుకు మేలు చేయగలదనే సంతృప్తి తమకు కలిగిందని మాస్టర్ తారాసింగ్ తర్వాత పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

రాష్ట్రంలో మతసామరస్యానికి కృషిచేయాలనే ఆకాంక్షను అబ్దుల్లా వెలిబుచ్చారని ఆయన చెప్పారు.

గతించినదానికి అబ్దుల్లాకు మనస్సులో ఎటువంటిద్వేషంలేదని. కాశ్మీరుసమస్య కాశ్మీరీలోక్యాపై ఆధారపడి ఉన్నదని, తాను చిరకాలానంతరం ప్రజలను కలుసుకోవాల్సి ఉన్నదని అబ్దుల్లా చెప్పారని మాస్టర్ తారాసింగ్ వెల్లడిచేశారు.

మదరాసు వార్తలు

బస్సుసీజను టిక్కెట్లు: నిబంధనల సడలింపు

మద్రాస్, ఏప్రిల్ 4: నగరములో బస్సు ప్రయాణానికి ఇచ్చే సీజను టిక్కెట్లకు సంబంధించిన నిబంధనలను సడలిస్తూ రాష్ట్ర రవాణాశాఖ ఒక ప్రకటన చేసింది. ఈ ప్రకటన ననుసరించి ఒక మార్గానికి ఇచ్చినసీజను టికెట్లు ఈ క్రింద ఇచ్చిన గ్రూపులలో పేర్కొన్న ఇతర బస్సులలో ప్రయాణానికి ఉపయోగిస్తారు.

రూటు నెం 5, 21(బి) (పారిస్ — అడయార్); 6, 6(ఎ) (యం. యు.సి—తండయార్పేట); 7, 8 (పారిస్— పెరంబూర్); 7(సి), 15(పారిస్—షెనాయనగర్); 7(డి), 35 (పారిస్—టాంకర్సువౌట్స్); 9, 10, 10(ఎ) 11(పారిస్—త్యాగరాయనగర్); 21, 21 (యుస్) (పారిస్—మందవెళ్ళి); 30, 32 (మంట్ — వివేకానందహౌస్); 7(బి) 20, (బ్రాడ్వే—పారిస్—విల్లివాకం) ఏప్రిల్ 6నుండి కొత్తగా (రూటునెం 45) సైదాపేటనుండి టిక్కెట్లు బస్సులను నడుపుతారు.

తమిళనాడు సచివాలయ సంఘం

మద్రాస్, ఏప్రిల్ 4: అప్పరు డివిజన్ గుమాస్తాల పేరు 'అసిస్టెంట్లుగా' మార్చే విషయం పరిశీలిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. చెట్టూరు తమిళ సచివాలయ సంఘం వార్షికోత్సవమునకు అధ్యక్షత వహిస్తూ హామీ ఇచ్చారు.

పుష్పప్రదర్శనం

మద్రాస్, ఏప్రిల్ 4: పీపుల్సుపార్కులో పెరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న పుష్పప్రదర్శనమును ఏప్రిల్ 4 నుంచి 10 వ తేదీ వరకు పొడిగించారు. ప్రతిదినము ఉదయం 7 నుంచి 11 వరకు సా. 4 గంటలనుండి 8 వరకు తెరిచి ఉంటుంది.

స్టాబ్రద్దలై శ్రీ మరణం

మద్రాస్, ఏప్రిల్ 4. అయినావరంలోని వెంకటాపురంలో వుంటున్న యల్. ఐ. సి. బ్రాంచి మేనేజరుభార్య శ్రీమతి విజయలక్ష్మి (30) మ

పదవి నిర్వర్తించ లేకనే రాజీనామా

కేరళ కాంగ్రెస్ అధ్యక్షులు నాయర్ వివరణ

ఎర్నాకులం, ఏప్రిల్ 4: కేరళప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ కె. పి. మాధవన్‌నాయర్ తామిక అధ్యక్షుని విధులను నిర్వర్తించజాలమని భావించినందున రాజీనామా చేయుటానికి నిశ్చయించుకున్నామని ప్రదేశ్ కాంగ్రెసుసంఘం సభ్యులకు వెల్లడిచేశారు.

అనేకకారణాలవల్ల తనకుతామై ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని, సభ్యుల విశ్వాసాన్ని పోగొట్టుకున్నట్టు భావించి ఈ నిర్ణయం తీసుకోలేదని ఆయన తెల్పారు.

ప్రారంభంలో ప్రదేశ్ కాంగ్రెసుసంఘం ఏకమొత్తంగా శ్రీ మాధవన్‌నాయర్ అధ్యక్ష పదవిలో ఉండాలని కోరింది. శ్రీ నాయర్‌ను ఈ విధంగా కోరుతూ మాట్లాడినవారిలో ఇదివరలో అధ్యక్ష ఎన్నికసమయంలో శ్రీ నాయర్‌పై వ్యతిరేకించిన శ్రీ ఎం. సి. చాకో కూడా ఉన్నారు. శ్రీ మొరార్జీ దేశాయ్ కూడా శ్రీ నాయర్‌కు విజ్ఞప్తి చేశారు.

తాము బాగా ఆలోచించిన మీదట ఈ నిర్ణయానికి వచ్చామని, ఇప్పుడు వెనక్కువెళ్లలేమని శ్రీ నాయర్ తెల్పారు.

కాంగ్రెసు సంస్థలోని వివిధ వర్గాలను నన్నిహితంగా తీసుకుని రావటమే తమ ఆశయమని, సంఘాధ్యక్ష పదవిని స్వీకరించి తామా లక్ష్యాన్ని దాదాపు సాధించామని, ఇంక తామీ పదవిలో ఉండవలసిన అవసరం ఎక్కువగా కనబడదని శ్రీ నాయర్ పత్రికాప్రతినిధులకు వెల్లడిచేశారు.

లడక్ ప్రాంతంలో సరిహద్దు రాళ్లు

భారత అధిక్షేపణకు చైనా తిరస్కృతి

హాంకాంగ్, ఏప్రిల్ 4: చైనా భారత సరిహద్దులో పశ్చిమ రంగంలో చైనా సైన్యాలు రాళ్లగుట్టలు వెలకొల్పడాన్నిగురించి భారతప్రభుత్వం వెంపిన అధికేషణను చైనా ప్రభుత్వం తిరస్కరించినట్లు నిన్న పీకింగ్ రేడియో ప్రకటించింది.

అక్సాయిన్‌కు ప్రాంతంలో చైనాసైన్యాలు "యథార్థ ఆధీన సరిహద్దు"నుగుర్తుగా ఈ రాళ్లగుట్టలు పెట్టినట్లు భారత ప్రభుత్వం ఆరోపించివుంది. ఇట్లా చేయడం కొంటూ ప్రతిపాదనలకు వ్యతిరేకంలని గూడ భారతప్రభుత్వం విశదంచేసివుంది.

భారతదేశం చేసిన ఈ ఆరోపణ పట్టి అభూతకల్పన అని, చైనా భారత సరిహద్దులో ఉద్రేకాలను రెచ్చగొట్టడానికి ఉద్దేశించబడి దని చైనా ప్రత్యుత్తరంలో వ్రాసింది. ఈ ఉత్తరం మార్చి 23 న వ్రాయబడింది.

ఐ. ఇ. ఎన్. ఎస్. కార్యవర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ప్రభుత్వం ప్రకటించిన న్యూప్రింటు విధానాన్ని గూర్చి చర్చించడానికిగాను ఐ. ఇ. ఎన్. ఎస్. కార్యవర్గం అత్యవసర సమావేశం కలకత్తాలో ఏప్రిల్ 8 న జరుగుతుంది.

పురపాలకసంఘాలు ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు చూడాలి

విజయవాడ మున్సిపాలిటీ వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ కామరాజు హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 4:

వివిధరకాల పెట్టుబడి ఖర్చులను భరించేందుకుగాను ఋణాలు, గ్రాంట్లకు ప్రభుత్వంపై ఆధారపడేకంటే పురపాలక సంఘాలు తమ ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను రూపొందించుకోవాలి, అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నేడిక్కడి విజయవాడ పురపాలకసంఘం వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవంచేస్తూ సలహా యిచ్చారు.

ఈ ఉత్సవాలకు శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ కామరాజు తమ ప్రసంగములో ఇంకా యిలా అన్నారు: విజయవాడ పట్టణము పెద్దగా పెరుగుతున్నది. జనాభా విషయంలోను, సైజులోను మున్ముందు విజయవాడ యింకా పెరుగుతుంది. ఇతరచోట్లలో వలెనే దేశంలో పారిశ్రామిక విప్లవ మొస్తుండటమే యిందుకు కారణము. పట్టణము శీఘ్రగతిని పెరుగుతున్నందువల్ల అవసరమయ్యే ఎక్కువ సౌకర్యాలు, తదితర వసతులను కల్పించేందుకు పురపాలకసంఘం ఆర్థికవనతి కటకటగానే అవుతుంది. ఇది సహజము.

రాష్ట్రప్రభుత్వము, పురపాలక సంఘాలు సమష్టిగా చర్చలు జరిపి, పురపాలకసంఘాల ఆదాయాలను పెంచుకునే పద్ధతులను కనుగొనాలి. రాష్ట్రప్రభుత్వము సహాయం చేయాలని ఎదురుచూచేకంటే పురపాలక సంఘాలు తమకు అవసరమయ్యే ధనం తమ రాబడినుండే సమకూరేట్లు చూసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వానికి దాని ఆర్థిక సమస్యలు దానికున్నాయి. వివిధరకాల అభివృద్ధి ప్రతిక్షేపణలు, విద్య, తదితర కార్యక్రమాల అమలుకు కావలసిన డబ్బు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి వున్నవి.

ఉభయుల ప్రయోజనార్థం, ఆంధ్రులు, తమిళుల మధ్య వెనుకటి సోదరభావాలు, సహకారము మున్ముందుకూడా వుంటాయని ఆశిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాజధాని గా హైదరాబాద్ ఎంచుకోబడినప్పటికీ, విజయవాడ ఆంధ్రప్రదేశ్‌కు సాంస్కృతిక, చారిత్రక ప్రధాన కేంద్రమని మద్రాసులోని నా విశ్వాసము. హైదరాబాద్‌లో భవనాలు, తదితర సౌకర్యాలు అభ్యమవుతున్నందున రాజధానిగా హైదరాబాదును ఎంచుకున్నారు. తమిళనాడుకు మద్రాసు రాజధాని, అయినప్పటికీ తమిళులు మధురను తమ సాంస్కృతిక కేంద్రంగా భావిస్తున్నారు.

పరిపాలన సౌకర్యం కోసం మాత్రమే, భారత్ వలు భాషా రాష్ట్రాలుగా విభజించబడినది. ఇలా చేయడంలో సమష్టి మద్రాసు రాష్ట్రమునుండి ఆంధ్ర కూడా వేరు చేయబడినది. కానీ, తెలుగువారిలోను, తమిళులలోను నేటికీ పరస్పర సోదరభావాలున్నాయి. విజయవాడ పురపాలక సంఘం వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవం చేసే గౌరవం లభించినందుకు చాల సంతోషముగా వుంది. వా తెలుగు స్నేహితుల మధ్య వుండటము ఇంకా సంతోషంగా వుంది (సదస్సుల హర్షధ్వానాలు)."

శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ కామరాజుకు జోహారులర్పిస్తూ ఇలా అన్నారు: "కాంగ్రెసు అధ్యక్షపదవి పూలపాన్పుకాదు. ఆ పదవితో పాటు బాధ్యతవుంది; అధికారంలేదు. అందుచేత శ్రీ కామరాజు భుజస్కంధాలపై కష్టమైన పనిని దేశ ముంచినది. శ్రీ కామరాజు, కాంగ్రెసుసంస్థను పటిష్ఠంచేయగలరని, దాని ప్రతిష్ఠను ఇనుమడింపజేయగలరని నా నమ్మకము.

పురపాలకసంఘము నాకు 'ఫ్రీడమ్ ఆఫ్ సిటీ'ని ప్రసాదిస్తున్నందుకు కృతజ్ఞుడను. ఇందుకు నేనెంతో ఋణపడివున్నాను. విజయవాడ పట్టణాభివృద్ధికి, రాష్ట్రంలోని యితర పట్టణాల అభివృద్ధికి సాధ్యమైనంతవరకు కృషిచేస్తాను."

శ్రీ సంజీవరెడ్డిపట్ల పురపాలకసంఘం వారికిగల అభిమాన గౌరవాలకు చిహ్నంగా 'ఫ్రీడమ్ ఆఫ్ సిటీ' శ్రీ సంజీవరెడ్డికి ప్రసాదించబడినది.

తరువాత పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం.ఏ. ఖుద్దూస్ శ్రీ కామరాజుకుపౌర సన్మానపత్రాన్నిసమర్పించారు; 7గురు రాష్ట్ర మంత్రులు, పలువురు పౌరప్రముఖులు, పురపాలకసంఘం మాజీ అధ్యక్షులతోసహా ఇతర ప్రముఖ అతిథులకు శ్రీ ఖుద్దూస్ స్వాగతం చెప్పారు; పౌరసన్మానపత్రమున్న దంతపు పేటికను కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ ఖుద్దూస్ అందజేశారు. దంతపుపేటికి సిల్కుగుడ్డలో చుట్టబడినది.

సుందరమైన, పెద్దసైజు వెండితాళము చెవిని శ్రీ ఖుద్దూస్ శ్రీ నీలం సంజీవరెడ్డికి బహూకరించి "ఫ్రీడమ్ ఆఫ్ సిటీ"ని ఆయనకు ప్రసాదించారు. ఈ వెండితాళముచెవి రజిత పేటికలో వుంచబడినది.

తరువాత మున్సిపల్ పరిపాలనాశాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య, (శీయుతులు సర్దార్ మరుపిళ్ల చిట్టి, ఎం. జి. మొహియుద్దీన్ (నగరపెద్దలు), డా. గోవిందరాజులు నాయుడు, ఎం. ఆలిబేగ్, కె. భావన్నారాయణ శ్రీమ్, డా. టి. వి. ఎస్. చలపతిరావు, డా. జంధ్యాల దక్షిణామూర్తి (పురపాలకసంఘం మాజీ అధ్యక్షులు) గార్లకు "పురప్రముఖ" బిరుదులను ప్రదానంచేశారు.

పురపాలకసంఘం వజ్రోత్సవాల సందర్భముగా ఏర్పాటుచేయబడిన "ప్రదర్శన"కు ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవంచేస్తూ, వజ్రోత్సవాలను తగినట్లుగా ఏర్పాటుచేసినందుకు పురపాలకసంఘాధ్యక్షుని, కౌన్సిలర్లను అభినందించారు. పౌరసౌకర్యాలను మెరుగుపరచేందుకు తీవ్ర కృషి చేయవలసిదిగా వారికి సలహా యిచ్చారు.

అంతకుముందు ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. వజ్రోత్సవాలసంఘం కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. రామారావు నివేదికను చదివారు.

ప్రధాన అతిథులకు స్వాగత పత్రం

శ్రీ ఖుద్దూస్ సమర్పణ

విజయవాడపురపాలకసంఘం వజ్రోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రధాన అతిథులు శ్రీయుతులు కామరాజ్, నీలం సంజీవరెడ్డి, కాను బ్రహ్మానందరెడ్డి, ఆలపాటి వెంకట్రామయ్య, ఏన్. ఆర్. పై, శివరామప్రసాద్, ఎం. ఆర్. అప్పారావు, గొట్టిపాటి బ్రహ్మయ్యగార్లకు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ స్వాగత పత్రాలను సమర్పించారు.

విజయవాడ పురపాలకసంఘం వజ్రోత్సవాల నిర్వహణసంఘం తరఫున సమర్పించబడిన ఈ సన్మానపత్రంలో ఇలా పేర్కొన్నారు.

"ఈ స్పెషల్ గ్రేడు మున్సిపాలిటీ వజ్రోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా, ఈ సంతోష సమయంలో మీ కందరికీ స్వాగతం చెప్పడం ఎంతో ఆనందదాయకంగా వుంది. మీ ఆశీర్వాదాలతో ఈ ముప్పదేండ్ల మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యమానికి పునాదివేస్తున్నది. ప్రాచీనమైన ఈ విజయవాడ పట్టణము చారిత్రక, సాంస్కృతిక, మత, తదితర కార్యకలాపాలకు ప్రసిద్ధము.

సమీపభూత భారతమాతపుత్రులంతా ఒకే సమయంలో ఇక్కడ వుండటము నిజంగా ఈ సందర్భానికి శుభసూచకము.

(సదస్సు లరిచేతులతో ప్రశంసలు అందించారు) భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ క్షించి కృషిచేయడమునలన, కాంగ్రెసు సిద్ధాంతాలలోను మానవసేవలోను అచంచలమైన నమ్మకముండడమునలన మీరు మద్రాసు ముఖ్యమంత్రిపదవి నలంకరించారు. ప్రజలకు నీతికి, రాజకీయపార్టీలకు గుణపాఠాన్ని బోధించవలసిన సమయ మొచ్చిందని ఎఱిగి మీరు ముఖ్యమంత్రిపదవిని త్యజించారు. మీ త్యాగము గౌతమబుద్ధుని త్యాగమువంటిది.

శ్రీ సంజీవరెడ్డి: సాధారణ వ్యవసాయదారుని కుటుంబంలో జన్మించి, ప్రతిభ, నిజాయితీతోకూడిన కృషిచేత మంత్రిగను, ముఖ్యమంత్రిగను, అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగను పేరుప్రతిష్ఠల నందుకున్నారు. పదవిని వదిలిపెట్టడము అవసరమని నైతికంగా భావించి, పదవిని అంటిపెట్టుకొనకుండా ముఖ్యమంత్రిపదవిని వదిలిపెట్టారు. ఇలాగ అధికారాన్ని అంటిపెట్టుకొనకుండా వుండటము రాజకీయాలలో అసాధారణము, అనిదంపూర్వము.

శ్రీ బ్రహ్మానందరెడ్డి: శ్రీ సంజీవరెడ్డి తరువాత మీరుముఖ్యమంత్రిగా రావడంనిజంగా ఆంధ్రప్రదేశ్‌కు అదృష్టమే. మీరు ఈ ఉత్సవాలకు రావడము నిజంగా మాకు చాలా సంతోషంగావుంది.

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (మంత్రి): సహకారసంఘాలు, పురపాలకసంఘాల పరిపాలనలో చాలా అనుభవజ్ఞులు. మురికివాడల నిర్మూలన ప్రధానధ్యేయంగా పెట్టుకున్నారు. "అయ్యా, మీకు విజయవాడపట్ల సానుభూతి వుంది. మీ సహకారము లేకపోతే, మేము ఈనాటిస్థితిలో ఉండేవారముకాము. మీకు మా కృతజ్ఞతాభివందనములు.

శ్రీ ఎన్. ఆర్. పై. శివరామప్రసాద్ బహదూర్ (మంత్రి): అయ్యా, మీరు రాకుమారునిగా జన్మించి, మహారాజాగా పేలువబడి కాంగ్రెసులోచేరి, కాంగ్రెసు పార్టీకేగాకుండా మీతో పరిచయ మేర్పడినవారికంతా గొప్పసేవ చేశారు. ప్రజారోగ్యము పారిశుధ్యము విషయాలలో విజయవాడకు మీ సహాయ సహకారములు అవసరము.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు (మంత్రి); మీరు యువరాజుగా జన్మించి, నాయకుడుగా శిక్షణ పొందారు. విద్యారంగములో మీ సేవ ప్రశంసనీయము.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య: అంతా అంధకార బంధురంగా వున్నప్పుడు మీరు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవిని చేబట్టి, సమర్థనీయంగా కాంగ్రెసును నడిపించారు. మీ లాంటి వృద్ధుల సలహాలు యింకా లభ్యమవుతున్నందుకు ఆంధ్రులు అదృష్టవంతులు.

శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకు సోదర మున్సిపాలిటీల అధ్యక్షులకు, కమీషనర్లకు, అధికార ఆనధికార అతిథులకు సుస్వాగతము."

శ్రీ కామరాజుకు పౌర సన్మానం

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజుకు స్థానిక పురపాలక సంఘమువారు, పురపాలక సంఘం వజ్రోత్సవాల నిర్వహణ సంఘంవారు నేడిక్కడ పౌరసన్మానం జరిపారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. ఏ. ఖుద్దూస్ సన్మానపత్రాన్ని శ్రీ కామరాజుకు సమర్పిస్తూ, దేశ ప్రజలకోసం శ్రీ కామరాజు సేవ ఇంకా చాలాకాలం లభించాలనీ, సంతోష సౌఖ్యాలను సాధించేందుకు ప్రజలకు శ్రీ కామరాజు సేవ తోడ్పడాలనీ కోరుతున్నామన్నారు.

సన్మానపత్రంలో ఇంకా యిలా పేర్కొన్నారు: "స్మరణీయమైన ఈ రోజున మీకు హృదయ పూర్వకంగా స్వాగతం చెప్పడము మాకెంతో సంతోషంగా వుంది. కోట్లప్రజలకు వారి జీవితాలకు మీరు ప్రాతినిధ్యము వహిస్తున్నారు. సేవాత్యాగాల చిహ్నమే మీరు. మీ పిలుపునందుకొని తమిళనాడు ప్రజలు దేశ స్వాతంత్ర్య పోరాటంలో దూకారు.

మీ నిస్వార్థసేవ, వ్యవస్థీకరణ శక్తి సామర్థ్యాలు, అన్నిటికన్నా మీ నిరాడంబర గుణములు ప్రజలనుండి మిమ్ములను విడదీయరానివారిగా జేశాయి. మీ రాజకీయవివేకము, కుశాగ్రబుద్ధి, సమస్యలనువిమర్శించే తీరు ఆదర్శప్రాయంగా నిలిచివుంటాయి.

తమిళనాడు కాంగ్రెసు సంఘాధ్యక్షుడుగాను, మద్రాసు ముఖ్యమంత్రిగాను మీరు చేసినసేవ నిజాయితీ నిస్వార్థాలకు ఉజ్వల ఉదాహరణగా సదా నిలిచివుంటుంది. మీ నాయకత్వాన మద్రాసురాష్ట్రాన్ని దేశంలోకెల్లా వక్కగా పరిపాలించబడుతున్న రాష్ట్రమన్న పేరు పొందినది'

ఇప్పుడు మీ సేవ దేశమంతటికీ అభ్యమవుతున్నది. మేము అదృష్టవంతులము. మీ మార్గదర్శకత్వంలో దేశప్రజలు పరైన పంథాలో పురోగమించి, తప్పకుండా అభ్యున్నతి సాధిస్తారు."

శ్రీ సంజీవరెడ్డికి సత్కారము

విజయవాడ, ఏప్రిల్ 4: విజయవాడ పురపాలక సంఘంవారు నేడు డా. నీలం సంజీవరెడ్డికి 'నగర స్వేచ్ఛ' ను (ఫ్రీడం ఆఫ్ ది సిటీ) ప్రసాదించి సత్కరించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ పురపాలకసంఘం తరఫున సమర్పించిన స్వాగత సత్కార పత్రంలో ఇలా పేర్కొన్నారు:

"ఈ నగరానికి చేసిన ఉపకారములకు మీరు నిరస్మరణీయులు. ఈ నగరాభివృద్ధికి, చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధికి మీరు చేసిన కృషికి "ప్రకాశం బజార్" సృష్టియే సాక్ష్యము.

మీ సుదీర్ఘ పరిత్యాగము—ప్రజాస్వామ్యం పట్ల మీకున్న అపార విశ్వాసానికి నిదర్శనము. ప్రజల రాజకీయ హక్కులకు సంఘమాన్యతను కల్గించిన సిద్ధాంత కర్త శ్రీ కామరాజు అయితే, ఆ సిద్ధాంతంలో ఉద్భవించిన నిస్వార్థ సేవా త్యాగాలకు మీరు మార్గదర్శకులు. ప్రజల మధ్యకు వచ్చి, వారి కష్టసుఖాలను పాలు పంచుకోవాలన్న మీ నిర్ణయము అద్వితీయము. మైలురాయి. ఈ దేశ చరిత్రలో అది నిలిచిపోతుంది.

పదేళ్లు అధికారములో ఉన్న నాయకులు, ప్రజలకు సేవ చేయడానికై, స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా యివ్వాలన్న మీ సూత్రము చివరకు "కామరాజు పథకము" గా రూపొందినది.

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువ కాలువ, వంశధార ప్రాజెక్టు సీలేరు జల విద్యుత్ ప్రాజెక్టు వగైరా మీ నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ ప్రజలు సాధించారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి, ప్రయోజనాలకై మీరు చేసిన మంచిపనులు ఈ ప్రాజెక్టులు గుర్తులుగా ఉంటవి.

ఈ దేశ ప్రజలకు మీరు చేసిన సేవకు కృతజ్ఞతాచిహ్నంగాను, మా అభిమాన చిహ్నంగాను, ఈ నగర ప్రజల తరఫున మీకు 'ఫ్రీడం ఆఫ్ ది సిటీ' ని ప్రసాదించడం విజయవాడ పురపాలక సంఘం గర్విస్తున్నది."

విజయవాడ పురపాలక సంఘం వజ్రోత్సవాలు

విజయవాడ, ఏప్రిల్ 3: విజయవాడ పురపాలకసంఘం వజ్రోత్సవముల సందర్భమున 6 నుండి 8 వ తేదీవరకు ఈ క్రింది కార్యక్రమాలు జరుగుతాయి:

ఏప్రిల్ 6: సా. 4 లకు వివిధ పాఠశాలల విద్యార్థులచే డ్రిల్లు; 4–30 లకు బహిరంగసభ; సా. 6–30 లకు అజరయ్య బాలికోన్నత పాఠశాల విద్యార్థినులచే నృత్యప్రదర్శనం. 6–45 సర్కార్ అండ్ పార్టీ సంగీతము, 7–15 బుర్రకథ, 8–15 లకు శ్రీ కోరాడనరసింహారావు బృందంచే కూచిపూడి నాట్యప్రదర్శనం.

ఏప్రిల్ 7: మధ్య నిషేధశాఖమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, అధ్యక్షతను బహిరంగసభ: ఉపన్యాసకులు: శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య, శ్రీ డి. వి. రాఘవయ్య, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ. శ్రీ పిల్లా వెంకటరత్నకవి; విజయవాడ రాజకీయ బాధితులకు సత్కారము, వందన సమర్పణ సా 6 గంటలకు వైజ్ఞానిక కార్యక్రమం, రాత్రి 8 గంటలకు శ్రీ సాయిబాబా నాట్యమండలివారి శ్రీరామాంజనేయయుద్ధం నాటక ప్రదర్శనం.

ఏప్రిల్ 8:–సా 4 గంటలకు బహిరంగసభ. అధ్యక్షులు: శ్రీ నూకల రామచంద్రారెడ్డి (రవిన్యూమంత్రి), ఇళ్లస్థలాలకు పట్టాలు ప్రదానం, సా 6–30 లకు వైజ్ఞానిక కార్యక్రమం రాత్రి 9 గంటలకు అనురుద్ధ నాట్యమండలి వారిచే 'పన్నా' తెలుగునాటక ప్రదర్శనము.

లైసెన్సుల విషయంలో కీలక పరిశ్రమలకు ప్రాధాన్యం

మంత్రి సమర్థన: లోక్‌సభలో పరిశ్రమలశాఖ పద్దులపై చర్చకు జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: లైసెన్సు మంజూరు చెయ్యటంలో విదేశీద్రవ్యం పరిమితుల మూలంగా "కీలక పరిశ్రమల"కు ప్రభుత్వం తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వవలసి వచ్చిందని కేంద్రప్రభుత్వ పరిశ్రమలమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు లోక్‌సభలో చెప్పారు.

స్వామినాథన్ సంఘం సిఫార్సులు ప్రతిపదికగా తయారైన కీలకపరిశ్రమల జాబితాను సమర్థిస్తూ, ఇదివరకే నిర్ణీత లక్ష్యాలను సాధించిన పరిశ్రమలకు మాతృసంస్థల ఏర్పాటుకై కొత్తగా లైసెన్సులు ఇచ్చే వీలులేక పోయిందని శ్రీ కనుంగో తెలియజేశారు. తమ శాఖ తాలూకు బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు.

లైసెన్సింగ్ విధానంలో అంతు బట్టని విషయాలు ఏమీలేవనీ ప్రస్తుత పరిస్థితులలో లైసెన్సులకు సంబంధించి అక్రమాలు జరిగే అవకాశమేమీ లేదనీ చెప్పారు.

వాస్తవానికి "కీలక పరిశ్రమల"లో కొత్త సంస్థలను ఏర్పాటుచేయవలసిందిగా ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు నచ్చచెప్పవలసి వచ్చిందన్నారు.

మంత్రి ప్రత్యుత్తర మిచ్చినతరువాత సభవారు కోత తీర్మానాలన్నిటినీ తిరస్కరించి, రు 20 కోట్ల 98 లక్షల 41 వేల పద్దులను ఆమోదించారు.

గత సంవత్సరం పరిశ్రమలు పనిచేసిన తీరు "మరీ అంత అధ్వాన్నంగా లేదు"నీ, అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చినా, పరిశ్రమల ప్రగతి కుంటువడక పోవటం కొంత సంతృప్తి కలిగించగల విషయమనీ శ్రీ కనుంగో అన్నారు.

కొన్ని పరిశ్రమలు, ముఖ్యంగా కాగితం, సిమెంటు పరిశ్రమలు "సాధించవలసినంతగ అభివృద్ధి" సాధించని మాట వాస్తవమేనని, ఆయన తెల్పారు. కాగితంపరిశ్రమ పరిమితంకావడానికి, సెల్యూలోస్‌కోసం అది కేవలం వాసుబొంగులమీద ఆధారపడి ఉండటం కారణమనీ, ఇప్పటికైనా ప్రత్యామ్నాయ సరుకులను వెతుక్కొనటం అవసరమనీ ఆయన అన్నారు.

సిమెంటు పరిశ్రమ ఇబ్బంది పడటానికి కారణం, సిమెంటు ఫ్యాక్టరీలకు పరిసర ప్రాంతాలలో తగినంత సున్నపురాయి లభించకపోవటమనీ, ఇతర కరిస్థితుల దృష్ట్యా ఆ ఫ్యాక్టరీలను అక్కడ ఏర్పాటు చేయబడినవనీ తెల్పారు. సున్నపురాయి గనులకోసం ఇప్పుడు పరిశోధన జరుగుతున్నదన్నారు. దేశ అవసరాలను తీర్చేందుకు ప్రస్తుత ఫ్యాక్టరీలను విస్తరింపజేయటం, కొత్త ఫ్యాక్టరీలు నెలకొల్పటం సాధ్యంకాగలదని ఆయన ఆశాభావం వెల్లడించారు.

వస్త్ర పరిశ్రమలో ప్రస్తుతం ఉన్న "ద్వంద్వ విధానాన్ని" శ్రీ కనుంగో సమర్థించారు. మిల్లులకు, వికేంద్రీకృత మరమగ్గాలకు, చేనేత సంస్థలకు, కొన్ని సాంఘిక పరిణామాల దృష్ట్యా ఉత్పత్తిశక్తిని కేటాయించటం అవసరమవుతోందన్నారు.

మరమగ్గాలకు ఎక్సైజు పన్ను పూర్తిగా మినహాయించేందుకు శ్రీ కనుంగో సుముఖత్వం ప్రదర్శించలేదు. అయితే, మరమగ్గాల రంగంపై ఎక్సైజుపన్ను భారం ఎంత వెయ్యాలన్న విషయమై కొంత ఆలోచన చెయ్యటం అవసరమని ఆయన అంగీకరించారు.

మరమగ్గాలకు తమ ప్రోత్సాహం పూర్తిగా ఉంటుందనీ, అయితే అవి ప్రత్యేకపన్ను మినహాయింపు సదుపాయాలు పొందాలంటే, చేనేత పారిశ్రామిక సహకారసంస్థల క్రిందఉండాలనీ సూచించారు.

పది సంవత్సరాలక్రితం అధ్యాన్నంగాఉన్న చేనేత పరిశ్రమ, దరిమిలా ప్రముఖమైన ప్రగతి సాధించిందనీ, ఇప్పుడది 200 కోట్ల గజాలవస్త్రం తయారుచేస్తోందనీ శ్రీ కనుంగో తెల్పారు. అలాగే చిన్నతరహా పరిశ్రమలు కూడా ముడిసరుకుల కొరతను, తదితర కొరతలకు ఎదుర్కోవలసి వచ్చినా గమనీయమైన అభివృద్ధి సాధించాయని చెప్పారు.

విదేశాలనుంచి పరిమితంగా దిగుమతిచేసుకున్న ముడిసరుకుల పంపకంపై వచ్చిన విమర్శకు సమాధానంచెబుతూ, విదేశీద్రవ్యం పరిమితులకు లోబడి దిగుమతి చేసుకున్న కాసిని సరుకులను క్రమబద్ధంగా పంపిణీ చేయవలసి వచ్చిందని చెప్పారు.

ప్రభుత్వం పరిశ్రమలకు లభింపజేస్తున్న పరవతి సదుపాయాల విషయం ప్రస్తావించి, 1962 లో రు 71 కోట్ల 40 లక్షల పరవతి అందజేయగా 1963 లో రు 80 కోట్ల 82 లక్షలు అందజేసినది శ్రీకనుంగో వివరించారు. జాతీయ ఉత్పత్తిమండలి కార్యకలాపాలపై వచ్చిన విమర్శను మంత్రి ఖండిస్తూ ఆ మండలిని గట్టిగా సమర్థించారు.

రేడియో సిగ్నల్స్ ద్వారా ఉపగ్రహం కక్ష్య, వేగం మార్పు

—రష్యన్ ప్రయోగం సఫలం

మాస్కో, ఏప్రిల్ 4: భూమికి 5 లక్షల మైళ్లదూరాన అంతరిక్షంలో పరిభ్రమిస్తున్న సోవియట్ నూతన ఉపగ్రహం 'జోండ్' భూమిపైనుండి రేడియో సిగ్నల్స్ ద్వారా పంపిన ఆదేశాలను శిరసావహించి, ఇవాళ మధ్యాహ్నం తన కక్ష్యను, వేగాన్ని మార్చుకున్నది.

రేడియోసిగ్నల్స్ నిన్నరాత్రి పంపబడ్డాయి. అప్పుడు ఈ ఉపగ్రహం భూమికి 347 వేల మైళ్లదూరంలో ఉంది.

ఇవాళ సాయంత్రం 6 గంటలకు (మాస్కో టైం ప్రకారం) ఈ ఉపగ్రహం 5,20 వేల మైళ్లదూరంలో ఉంటుంది. ఇంకా సంకేతాలు పంపుతూ, ఉపగ్రహ కక్ష్యవేగం మార్పు నిమయం పరిశోధనలు సాగిస్తారు.

ఈ 'జోండ్' ఉపగ్రహప్రయోగం శుక్రగ్రహాన్ని చేరుకొనేందుకు చేస్తున్న కొత్త ప్రయత్నమేనని పరిశీలకులు భావిస్తున్నారు.

ముందు ఒక భారీ ఉపగ్రహాన్ని అనేక అంచెల రాకెట్‌లో అంతరిక్షంలోకి పంపడం తరువాత ఆ భారీ ఉపగ్రహంనుండి అంతరిక్షంలో ఈ జోండ్ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ఈ సందర్భంలో వీరు పేర్కొన్నారు. శుక్రగ్రహాన్ని చేరుకోవాలని లోగడ 1962 ఫిబ్రవరిలో ప్రయత్నం జరిగింది.

పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ సలహాసంఘాలు

జిల్లా స్థాయిలో ఏర్పాటుకు పి. సి. సి. కార్యవర్గం నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 4: వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెసు వాదులకు సలహాలిచ్చేందుకు జిల్లా స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం కార్యవర్గ సమావేశం నేడిక్కడ నిర్ణయించింది.

ప్రతిజిల్లా సంఘంలోను—జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షుడు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ప్రదేశ్ కాంగ్రెసుసంఘం ప్రతినిధి నుంటారు.

పంచాయతీ ఎన్నికలలో పోటీకి పార్టీ అభ్యర్థిని నిలబెట్టరాదనే విధానాన్ని కాంగ్రెసు అనుసరిస్తున్నప్పటికీ పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులపై కాంగ్రెసుపార్టీ అజమాయిషీ (కంట్రోల్) వుండేట్లుగా పథకాన్ని ఎక్కువ గ్రామపంచాయతీలు కాంగ్రెసు అజమాయిషీక్రిందకు వచ్చేట్లు చూడటం ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు గ్రహించారు. అందుచేత, గ్రామ పంచాయతీల ఎన్నికలలో పోటీచేయడంలో కాంగ్రెసువాదులకు సలహాసహకారాలనందజేయాలని ప్రదేశ్ కాంగ్రెసుసంఘం కార్యవర్గం భావించింది. కాంగ్రెసువారిలోనే పరస్పరంపోటీలను నివారించేదృష్ట్యా కాంగ్రెసువాదులకు సలహాలివ్వదలచింది. కాంగ్రెసు అభ్యర్థులే పరస్పరం పోటీలుపడితే, అది కాంగ్రెసేతర అభ్యర్థులకు లాభదాయకమని భావించింది.

ఇటీవల నవరించబడిన పంచాయతీలచట్టము ప్రకారము, రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు మే నెలలో జరుగవలసి వున్నది. గ్రామపంచాయత

విద్యుచ్ఛక్తి పథకాలకు ఐదుకోట్ల ఋణ సేకరణ

జె. వి. నరసింగరావు వివరణ

ఆంధ్రపత్రిక' (ప్రతినిధి) హైదరాబాదు, ఏప్రిల్ 3:

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి తాము తలపెట్టిన వివిధ కార్యక్రమాలకు నిధులు సమకూర్చడం నిమిత్తం 1964-65 లో ప్రజలనుంచి ఐదుకోట్లరూపాయల ఋణం సేకరించగలదని మండలి అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు నేటి మధ్యాహ్నమిక్కడ విలేఖరులగోష్ఠిలో వెల్లడించారు.

1963—64 లో తమ సంస్థ సాధించిన అభివృద్ధిని శ్రీ నరసింగరావు సమీక్షించి విద్యుచ్ఛక్తి పథకాలను మరింత శీఘ్రంగా అమలు పరిచే నిమిత్తం ప్రతి జిల్లాకు డివిజన్లు ఏర్పాటు చెయ్య నిర్ణయించాలని తెలియజేశారు. ఆక్కౌంట్స్ సెక్షన్‌కూడా జతపరచబడుతుందన్నారు.

ఈ నిర్ణయం వల్ల 4 లక్షల రూపాయల అదనపు వ్యయం కాగలదన్నారు.

ఆయన ఇంకా ఇలా తెలియజేశారు: "ఈ పథకం అనుసరించి మరి తొమ్మిదుగురు డివిజనల్ ఇంజనీర్లను, 40 మంది అసిస్టెంటు ఇంజనీర్లను నియమించుతాము.

"ఒక్కొక్క డివిజన్‌లోను ఒక అసిస్టెంట్ ఇంజనీర్ వస్తు విషయాలను చూచుకొని, చతుర్థ పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన పరిశీలనలుకూడా చేస్తారు.

రాజధానిలోను, పట్టణాలలోను తీగలు మార్చడానికి తరుగు నిధులనుంచి మూడు కోట్ల రూపాయలు సమకూర్చవలసిందని ప్రభుత్వాన్ని కోరిఉన్నారు.

ఋణాలపై వడ్డీరేటును నూటికి రెండున్నర వంతులకు తగ్గించవలసిందని ప్రభుత్వాన్ని విద్యుచ్ఛక్తి మండలి కోరి వున్నది.

రామగుండంలో పవర్‌హౌస్‌లు నిర్మించి, మండలికి అప్పజెప్పడానికి శ్రీ ధర్మతేజ చేసిన ప్రతిపాదనకు తుది రూపమివ్వడం నిమిత్తం సంభాషించేందుకు శ్రీ నరసింగరావు నేటి రాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

1963—64 లో అదనంగా 44.2 మెగావాట్‌ల ఉత్పత్తికి వనతి కల్పించబడిందన్నారు.

1963—64 లో ఆంధ్రలో 130 గ్రామాలకు, తెలంగాణాలో 160 గ్రామాలకు విద్యుచ్ఛక్తి వసతి కలుగజేయబడిందనీ, రాష్ట్రంలో మొత్తం 4597 గ్రామాలకు విద్యుచ్ఛక్తి వసతి సమకూరిందని తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో అభివృద్ధి గురించి ఇలా తెలియజేశారు:

కొత్తగూడెం ప్రాజెక్టు: బ్లాక్ టెస్టింగ్ పని పూర్తి అయింది.

బాయిలర్లు, అనుబంధ సామగ్రి, టర్బో జనరేషన్ స్విచ్‌గేర్, ట్రాన్స్‌ఫార్మర్‌లు సమకూర్చుకొనేందుకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవి. బిరీడుకు ఉత్తరువులు వెళ్ళినవి.

పోతే ప్రసార ఏర్పాట్ల సంగతి ఇన్సులేటర్లు, పవర్ కండక్టర్లు, నేలతీగలు—కొత్తగూడెం, రామగుండం, హైదరాబాద్ లైనులకు వచ్చినవి. పవర్‌లు తయారవుతున్నవి.

ఇక రెండవ దశ సంగతి. మొదటిదశ పన్నయివెనే బాయిలర్లు, టర్బోజనరేటర్‌లు పన్నయి చెయ్యవలసిందని కోరడమైనది.

రామగుండం ప్రథమ దశ:

యుగోస్లావియాలోని ఇంగ్రా సంస్థ బాయిలర్ పన్నయి చేస్తున్నది. ఈ సంవత్సరాంతానికి బాయిలర్ పని చెయ్యడం ప్రారంభం కాగలదు.

రెండవదశ: టర్బో ఆల్టరేటర్‌సెట్, బాయిలర్ ఫీడ్‌పంప్, అనుబంధ సాధన సామగ్రి బొంబాయి చేరిఉన్నవి. చలవ టవర్‌ల స్థాపన జరుగుతున్నది. ఎగువ రబ్బ మార్గం, రైల్వే ప్రక్క మార్గము నిర్మాణానికి సర్వేలు పూర్తి అయినవి.

నెల్లూరు ధర్మల్ కేంద్రం: ఈ సెప్టెంబర్‌నుంచి విద్యుచ్ఛక్తి కేంద్రం పని ప్రారంభం కాగలదు.

ట్రాన్స్‌మిషన్ పథకం:

ఎగువ సీలేరు, కొత్తగూడెం, నాగార్జున సాగర్ లైను ఇన్సులేటర్‌లు మొదలైనవి నిర్మాణ స్థలికి చేరినవి. గోదావరి దాటడానికి సంబంధించిన కార్యక్రమం సర్వే పూర్తి అయినది.

ఎగువ సీలేరు, సింహాచలం లైను, నాగార్జునసాగర్, శ్రీశైలం, కడప, మద్రాసు లైను, గాజువాకలో కూడా కార్యక్రమాలు సమచితరీతిని సాగుతున్నవి.

"తెలంగాణా జల విద్యుత్ పథకం: హుస్సేన్‌సాగర్ బాయిలర్ ఈ సంవత్సరం ద్వితీయార్థంలో పని ప్రారంభించగలదు."

తెంప్‌వారి దివ్య ఔషధములు

రింగ్‌వర్మ్ ఆయింట్‌మెంట్

చర్మ వ్యాధులకు...

...కామర మరియు ఇతర తల, శారీరక చర్మరోగముల వలన వచ్చు దురదను శీఘ్రముగా పురపశమింప జేయును.

ఎల్పిన్ పేన్ బామ్

తక్షణ ఉపశాంతి...

...కండరముల నొప్పులు, వాతనొప్పులు, బిగిసిన మెడ, వెన్నును పోగొట్టును • తలనొప్పిని నివారించును • గొంతులోని నస, జలుబు, కైత్యము, చలి జ్వరమునకు దివ్య ఔషధము.

మందునుపూయండి—గుణమును చూడండి!

తెంప్ అండ్ కంపెనీ లి., బొంబాయి-28.

mas. KC 3142 TEL.

గవర్నరుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం వీడ్కోలు

హైదరాబాద్, ఏప్రిల్ 4: ఉస్మానియా విశ్వ విద్యాలయం సిండికేట్ నిన్న సాయంత్రం బదిలీఅయి వైజాగ్ వెడుతున్న సందర్భమున ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ గవర్నరు, జనరల్ శ్రీ ఎస్. యం. శ్రీ నగేశ్‌కు వీడ్కోలు ఇచ్చారు.

ఈసందర్భమున ఏర్పాటుఅయిన 'గారెన్ పార్టీ' కి శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ఛాన్సలర్ ముకర్రంజా రాజకుమారుడు, మంత్రులు శ్రీ పి. వి. జి. రాజు, పి. వి. నరసింహారావు, యస్. సి. సి. డైరెక్టరు మేజరు జనరల్ వీరేంద్రసింగ్ మద్రాస్‌లోని అమెరికా కాన్సల్ జనరల్ శ్రీ ఆల్బర్ట్ ఫ్రాంక్లిన్ అమెరికా సంస్కృతి పరిశోధన కేంద్ర, ప్రారంభోత్సవమునకు వచ్చినవారు ఎభకు పోజరైనవారిలోఉన్నారు. ఉపాధ్యక్షులు శ్రీడి.ఎస్. రెడ్డి ఛాన్సలర్‌కు శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్‌కు విశ్వ విద్యాలయం చిప్పుచెక్కిన నిర్మల్ పళ్ళెములను బహూకరించారు.

ఆలిండియా రిటైల్ కెమిస్టుల మహాసభ

మద్రాస్, ఏప్రిల్ 4: ఆలిండియా రిటైల్ కెమిస్టుల సంఘం ప్రథమ మహాసభ 6వ తేదీ సోమవారం పార్కుటవున్ మెమోరియల్ హాల్లో జరుగుతుంది. ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆరోగ్య శాఖమంత్రి శ్రీమతి జ్యోతి వెంకటాచలం అధ్యక్షత వహిస్తారు. మధ్యాహ్నం ఆలిండియా రిటైల్ కెమిస్టుల సంఘం వార్షిక సర్వ సభ్య సమావేశము జరుగుతుంది.

పూర్వ మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదినీ, మీవారియైన చర్యలను గురించినీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరునూ, మీరు వ్రాయుట వేదీ, వేళ వివరములునూ, మీ పరియైన చిరునామాయునూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మీము గుణించి మీకు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు ఆరోగ్య విషయము, వరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధివిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి సూక్ష్మముగా మానవరీగా వ్రాసి రు. 1-25 న.పై. లకు మాత్రము పంపి. గా పంపగలము. వి.పి. పార్టీలు (ప్రత్యేకం) దుష్ట్రగ్రహము లేవైనా వున్న శాంతిధానం తెలుపగలము. వివరములు మావూరీపైన పంపబడును. మాళోగట్టా స్పష్టంగా లేనియెడల పైకం పంపకు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI (A.P.M.)
P. B. 86, JULLUNDUR CITY.



విజయవాడలో నిర్మాణంలోవున్న నీటిసప్లయి కేంద్రం

బకాయిల బెజవాడ 75 ఏళ్లపారపాలన

విజయవాడ పురపాలక సంఘం నేడు తన వజ్రోత్సవాలను వైభవంగా జరుపుకుంటున్నది. ఇప్పటికి ఈ పురపాలక సంఘం ఏర్పడి 76 సంవత్సరాలు అయింది.

ఈ పట్టణానికి పురపాలక సంఘం 1888 లో ఏర్పడింది. అంతకు పూర్వం యూనియన్ బోర్డు ఉండేది. అప్పుడీ పట్టణ జనాభా 9336, ఉన్న ఇళ్లు 2433, వీధి దీపాలు 25 మాత్రం ఉండేవి. అప్పుడు పన్నుల ద్వారా రెండువేల రూపాయలు ఆదాయం వచ్చేది.

అయితే ఈ పట్టణం కీలక స్థానంలో ఉండడం వల్ల ఎంతో శీఘ్రంగా అభివృద్ధి చెందింది. నేడు ఈ పట్టణ వైశాల్యం 11 చదరపు మైళ్లు. జనాభా కూడా చాలా విపరీతంగా పెరిగింది. ఇప్పుడు ఇక్కడ 1961 జనాభాలెక్కల ప్రకారం 2,33,624 మంది ఉన్నారు. 1951 లెక్కలకన్నా 1961 నాటికి 45% జనాభా హెచ్చింది. ఇలాంటి పట్టణం 1960లోనే 'స్పెషల్ గ్రేడ్' పురపాలక సంఘం కావడంలో ఆశ్చర్యం ఏముంది? పైగా దీనిని కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని పురపాలక సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది కూడా. 1888—89 లో రు 19,293 ఉన్న పురపాలక ఆదాయం 1962—63 నాటికి రు. 42,28,460 అయింది.

ఈ పట్టణం పవిత్ర కృష్ణానది ఉత్తర తీరాన పశ్చిమ వాయవ్య దిశలో కొండలచే చుట్టబడి ఉంది. ఇది లాగా అభివృద్ధి చెందిందే కాని ఒక ప్లానింగ్ ప్రకారం ఇది సాగలేదని పట్టణాన్ని చూడగానే బోధపడుతుంది. మేడలు, మిద్దెలు, పూరిపాకలు, చిన్నఇళ్లు, మురికిపేటలు అన్నీ ఒక ప్రాంతంలోనే కనిపిస్తాయి.

ఈ సందర్భంలో 1962—63 కు సంబంధించిన ఈ పురపాలక సంఘ పరిపాలనా వ్యవహార రిపోర్టుపై కలెక్టరు చేసిన వ్యాఖ్యానం గమనించదగ్గది. "ఈ పట్టణము మాస్టర్ ప్లాను తయారుచేయడం, ఖరారు చేయడం కొన్ని ఏళ్లుగా జరుగుతూనేఉంది. కాని పూర్తికాలేదు. ఈ సమస్యను (Unduly Academic approach may not be desirable) దృక్పథంతో పరిశీలించడం సమంజసం కాదనిపిస్తుంది" అన్నారాయన.

మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి 1958 లో రు. 42 వేలు కేటాయించారు. ఈ ప్లానును పురపాలక సంఘానికి 1962 లో అందజేశారు. టవున్ ప్లానింగ్ నిబంధనలకు అనుబంధంగా ఈ ప్లానును సరిదిద్దమని ప్రభుత్వం దీనిని పురపాలక సంఘానికి త్రిప్పిపంపింది. ప్రభుత్వామోదానికి ఈ ప్లానును ఇంకా ప్రభుత్వానికి సమర్పించవలసిఉంది. రోడ్లు వెడల్పు చేయడం, మురికివాడల నిర్మూలన, పార్కుల ఏర్పాటు, పట్టణ పశ్చిమ ప్రాంతంలో స్వల్పాదాయం గలవారికి కార్మికులకు కాలనీలు నిర్మించేందుకు నీలుగా ఇంద్రకీలాద్రి కొండకు సొరంగం గంత్రవ్వి రోడ్డు నిర్మించుట ముప్పగు 38 టౌన్ ప్లానింగ్ పథకాలను మాస్టర్ ప్లాన్‌లో చేర్చారు.

ఈ పట్టణానికి పైన పేర్కొన్న రీతిని ఎన్నో లోపాలున్నా, రాష్ట్రంలో పెద్ద పురపాలక సంఘంగా ఇది ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకొంది. ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదు తర్వాత పెద్దపట్టణం ఇదే, రెండవ ప్రధాన వ్యాపారకేంద్రం కూడ ఈ పట్టణమే. ఇది మంచి రైల్వేజంక్షనుగ కాదనే కాక ఈ పట్టణంద్వారా వ్యవసాయానికి ముఖ్యమైన కాల్వలు వెడుతున్నాయి. ఈ కాల్వలలో పడవలు కూడ నడుపే వీలున్నందున ఈ పట్టణ పరిసర జిల్లాలలో పండే ధాన్యం, పొగాకు, కొబ్బరి మున్నగు వంటలు అతి చౌకగా ఇక్కడికి రవాణాఅయ్యే అవకాశం ఉంది. దీనికితోడు బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, హైదరాబాదు, విశాఖపట్టణం వంటి ప్రధాన పట్టణాలకు ఇక్కడినుంచి నేరుగా తంతి, టెలిఫోన్ సౌకర్యాలు ఉన్నాయి. ధాన్యకొట్టుగా ప్రసిద్ధి కెక్కిన కృష్ణా, గోదావరి డెల్టాలనుంచి బియ్యం, ధాన్యం ఈ పట్టణంనుంచే ఇతర రాష్ట్రాలకు రైళ్లద్వారా ఎగుమతి అవుతుంది. మామిడిపళ్ళ కాలంలో ఉత్తర హిందూదేశానికి అనేక ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఇది ఒక ప్రధాన మైన పండ్లమార్కెటు కూడ.

ఈ పురపాలక సంఘంలో మొత్తం 140 కిలోమీటర్ల పొడవు రోడ్లు ఉన్నాయి. వీటి మరమ్మతులకు, నిర్వహణకు 1962-63 లో నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేశారు. అంతర్గతంగా ఏడాది రెండు లక్షలు వ్యయం చేశారు. కొన్ని మెయిన్‌రోడ్ల పరిస్థితి నేటికీ అధ్వాన్నంగానేఉంది. వీటిని త్వరలోనే తగు మరమ్మతులు చేయవలసినదని కలెక్టరు తన రిపోర్టులో పేర్కొనడం జరిగింది కూడ.

మంచినీటి సరఫరా

ఈ పట్టణానికి దినానికి 45 లక్షల గాలనుల నీటిని సరఫరాచేసే రక్షణ నీటి పథకంఉంది. కాని మంచినీటిని సరఫరా చేసే గొట్టాలు సాతని అయిపోవడంవల్లా, 50 వేల జనాభాకు మాత్రం సరిపోయే గొట్టాలను వేయడంవల్లా వేసవికాలంలో ఈ పట్టణం మంచినీటి ఎద్దడికి గురికాక తప్పడంలేదు. అయితే ఇప్పుడు ఈ గొట్టాల

ఆంధ్రపత్రిక ప్రతినిధి

స్థానే పెద్దవాటిని ఏర్పాటుచేసి, సరఫరా పరిస్థితిని మెరుగు చేసేందుకు రు. 8 లక్షలతో ఒక పథకాన్ని రూపొందించి, అమలు జరుపుతున్నారు.

మంచినీటి సరఫరాకు సంబంధించి రు. $1\frac{1}{2}$ కోట్ల ఖర్చుతో అమలుచేసే సమగ్ర పథకాన్ని కూడ రూపొందించడం, దీనిని ప్రభుత్వం ఆమోదించడం జరిగాయి. ఈ పథకం ప్రకారం కృష్ణానదినుంచి నీటిని నేరుగా తీసికొని పరిశుద్ధి చేస్తారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి పురపాలక సంఘం ప్రభుత్వ హామీపై జీవితభీమా సంస్థనుంచి ఋణానికి సేకరిస్తింది. ఈ పథకం అమలు జరిగితే మంచినీళ్ళ సమస్య పూర్తిగా పరిష్కారమైనట్లే.

భూగర్భము మురుగునీటి పారుదల పథకం ఇంకా అమలు కావలసిఉంది. దీనికి రు. 70 లక్షలు ఖర్చు కాగలదని అంచనా. పట్టణంలో కొద్ది ప్రాంతం గాంధినగరం, పూర్ణానందంపేట, సత్యనారాయణపురంలో మాత్రం ఈ నెల 15 వ తేదీ నుంచి ఈ పథకం అమలులోనికి రావలసిఉంది. పట్టణంలో ఎక్కడ చూసినా మామూలు మురికి కాల్వలే. పందులను పట్టణంలో తిరగడాన్ని నిషేధిస్తూ పురపాలక సంఘం తీర్మానమైతే వేసిందికాని ఏ రోడ్డుపై చూసినా పందులు గుంపులు కనిపిస్తూనే ఉంటాయి. ఇంతకు ముందు స్పెషల్ ఆఫీసరుగా పనిచేసిన శ్రీ అజిత్‌సింగ్ ఈ విషయంలో మార్గదర్శకులయ్యారు. పట్టణంలో పందుల స్వైర విహారాని కాయన ఆనకట్ట కట్టారు. కాని తర్వాత వచ్చిన పురపాలక సంఘం ఈ విధానాన్ని కొనసాగించకపోవడం శోచనీయం.

ఈ పథకానికి ఇంతవరకు రు. 30 లక్షలు వ్యయం అయింది. కాని పంపింగ్ సెట్లు, మరికొన్ని పరికరాలు చేరనందున ఈ పథకం నిలిచిపోయింది.

భూగర్భ మురుగునీటి పథకం ఈ పట్టణానికి ఎంతో ముఖ్యం. అనేక గృహాలకు, ముఖ్యంగా గుడిసెలకు పాయఖానాలులేవు. పైగా ప్రతిరోజూ కనీసం 20 వేలమంది ప్రజలయినా ఇతర ప్రాంతాలనుంచి వస్తారు. అందువల్ల పట్టణంలోని కాల్వల గట్టు బహిర్భూములు అవుతున్నాయి. ఉన్న పబ్లిక్ టాయ్లెట్లు తక్కువ. దీనితో పట్టణం ఆరోగ్యాన్ని కాపాడడం ఒక పెద్ద సమస్య అయిపోతోంది.

ఈ పట్టణంలో నిర్బంధ ప్రాథమిక విద్య అమలులోఉంది. ఈ పురపాలక సంఘం 63. ప్రాథమిక పాఠశాలలను నిర్వహిస్తున్నది. వీటిలో ఇరవై మాత్రం సొంత భవనాలు ఉన్నాయి. వీటితోపాటు ఐదు సెకండరీ పాఠశాలలను కూడ పురపాలక సంఘం నిర్వహిస్తోంది. కాని 1963 మార్చిలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ఫలితాలనుబట్టిచూస్తే సెకండరీ పాఠశాలలలో విద్యా ప్రమాణం చాలా తక్కువ స్థాయిలో ఉన్నట్లు స్పష్టం కాతుంది. గత మార్చికి పరీక్షకు వెళ్లిన 521 మంది విద్యార్థులలోను 176 రుగ మాత్రం కృతార్థులయ్యారు.

వీటికితోడు ఈ పట్టణంలో మరోనాలుగు ఉన్నత పాఠశాలలు ప్రయివేట్ యాజమాన్యంలో ఉన్నాయి. వీటిలో రెండు బాలికల ఉన్నత పాఠశాలలను క్రిస్టియన్ మిషన్వారు నిర్వహిస్తున్నారు.

ఇవికాక ఈ పట్టణంలో మూడు కళాశాలలున్నాయి. వీటిలో ఒకటి ప్రభుత్వానిది. మహిళలకు ప్రత్యేకంగా ఉద్దేశించిందీ. ఈ నగరంలో ప్రభుత్వ సంగీత కళాశాల కూడా ఉంది.

ఇక పురపాలక సంఘం వస్తు త పురపాలక సంఘంలో 36 గురు సభ్యులు. చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ ఇది 1962 సెప్టెంబరులో ఎన్నికయింది. అంతకు ముందు మూడు సంవత్సరాలపాటు స్పెషల్ ఆఫీసరు శ్రీ అజిత్‌సింగ్ పురపాలనను నిర్వహించారు. ఆ సంవత్సరం ఆరు నెలలోను ఇరవై మీటింగులు జరిగాయి. తమకు నివేదించిన 728 లోను 723 విషయాలపై పురపాలకసంఘం నిర్ణయాలు తీసికొంది. కోరం లేకుండా ఏ సమావేశమూ వాయిదా పడలేదు.

పట్టణానికి అజిత్ సింగ్ సేవ

ప్రత్యేకాధికారిగా శ్రీ అజిత్‌సింగ్ పాలనను ప్రత్యేకంగా పేర్కొనవలసిఉంది. ఈయన పౌరుల మన్ననలను ఎంతగానో పొందారు. మరికొంతకాలంపాటు ఈయన పదవీకాలాన్ని పొడిగించాలన్న భావం కూడా పౌరులు వ్యక్తం చేశారు. పన్నుల బకాయిలు సూళ్లు చేయడం, అక్రమాలను లొంగించడం వరోడ్లను వెడల్పు చేయడంవంటి అనేక కారణాలు ఆయన నిర్వహించారు. పట్టణ మంచినీటి సరఫరా పరిస్థితి మెరుగు కావడానికి కూడ ఆయనే బాధ్యుడు. ఇప్పు డమలు పరస్తున్న బ్రహ్మాత్తర నీటి సరఫరా పథకం ఆయన రోజులలో రూపొందించబడినదే. ప్రస్తుత పురపాలక సంఘ భవనానికి పీ. డబ్ల్యు. డి. నుంచి స్థలాన్ని సేకరించి, ప్లానును వేయించినదీ ఆయనే. ఇంతేకాదు. ఆడిటోరియం, స్టేడియం టోకుబట్టలవ్యాపార మార్కెట్, స్విమింగ్‌పూల్ నిర్మాణాలకు ఈయనే పునాది వేశారు. వీటిలో కొన్ని పూర్తయ్యాయి. మరికొన్ని వివిధ దశలలోను ఉన్నాయి.

పట్టణంలోని మురికివాడల నిర్మూలనను సంబంధించి కూడ శ్రీ అజిత్‌సింగ్ కృషి ప్రశంసనీయం. కాల్వగట్టును ఆక్రమించుకొన్నవారి నిమిత్తం ముర్యాలంపాడువద్ద ప్రత్యేకం కాలనీని నిర్మించి, అక్కడ రెండు వేలమందికి పునరావాసం కల్పించారు. అక్కడ మంచినీరు, వీధి దీపాలు, వైద్య విద్య సౌకర్యాలు అన్నిటినికూడ కలుగజేశారు.

తలపన్నుపై రు 15. 53. రు 12 లక్షలు కాలదోషం

పురపాలక సంఘానికి ఇళ్లపన్ను, వృత్తిపన్ను, వాహనాలపై పన్ను మున్నగువాటిద్వారా అదాయం అభిస్తుంది. ఈ అన్ని రకాల పన్నులను కలిపిచూస్తే 1963 లో పట్టణంలోని ప్రతి వ్యక్తి రు. 15.53 పన్ను చెల్లిస్తున్నాడు. అంతక్రితం ఏడాది ఈ పన్ను రు. 11.62, 1962—63 లో 23989 గృహాలపైనా, 3650 ఎకరాల భూమిపైన పురపాలక సంఘం పన్నులు విధించింది.

1962—63 బడ్జెట్‌ను చూస్తే మొత్తం డిమాండు రు. 42,28,460 లోను రు. 9,44,210 మాత్రం వసూలు అయింది. రు. 38 లక్షలు బకాయిలు పడ్డాయి. ఈ బకాయిల వసూళ్లు ఈ ఏడు కూడా అలాగే సాగింది. ఈ బకాయి రు. 38 లక్షలలోను ఈ సంవత్సరం రు. 11 లక్షలు మాత్రం వసూలు చేశారు. పన్నులకు, ఇతర విషయాలకు సంబంధించి గత సంవత్సరపు బాలన్సు రు. 38,14,950 కాగా ఈఏడు ఈ మొత్తం రు. 59,54,740 అయింది. ఈ 59 లక్షలలోను ఈఏడు వివిధ పద్దుల క్రిందా రు. 12 లక్షలకు దోషం పట్టింది. 1962—63 లో ఈ కాలదోషం పట్టిన మొత్తం రు. 1,41,350.

ఈ విషయంలో కలెక్టరు చెప్పిన విషయాలను కూడా పరిశీలించడం ముఖ్యం. వర్తమాన పన్నులు, బకాయిలు రెండూ కలిపి రు. 80,96,220 లు డిమాండు ఉండగా రు. 20,67,930 లను మాత్రం వసూలు చేశారని, సుమారు ముడింట నాలుగు వంతులు వసూలు కాలేదనీ ఆయన పేర్కొన్నారు. రు. 73,550 ల మొత్తాన్ని Write off ను రు. 12 లక్షల బకాయిని ప్రస్తావించి, కొన్ని సంవత్సరాలుగా పన్నులు వసూలుచేసే ఉద్యోగులు, తనిఖీ అధికార్లు తమ విధులను నిర్వహించడంలేదని కలెక్టరు విమర్శించారు. బకాయిలను వసూలు చేయడంలో పురపాలక సంఘం దృఢమైన వైఖరిని అవలంబిస్తే ధనాభావంవల్ల ప్రారంభించలేని అనేక పథకాలను అమలుచేసికొనవచ్చునని పురప్రముఖులు భావిస్తున్నారు.

ప్రభుత్వంనుంచి తీసికొన్న వివిధ ఋణాలకూ పురపాలక సంఘం ఎంతో పడ్డీని చెల్లిస్తోంది. ఈఏడు అసలు క్రింద రు. 1,03,466 వడ్డీగా రు. 2,89,765 చెల్లించారు. ఈ వడ్డీనిమాత్రమే బకాయిలను త్వరితంగా వసూలుచేసి ఋణం చెల్లించవలసిన లక్షణం సంబంధంగా గ్రహించాలి.

1961 డిశంబరులో పవర్‌హౌస్‌ను ప్రభుత్వం స్వీకరించి నడపడంలో పురపాలక సంఘానికి నుంచి ఆదాయం పోయింది. దీని ద్వారా సారీనా రు. 7 లక్షలు పురపాలక సంఘానికి లాభంచేస్తే. దీనిని తిరిగి తమ ఆధీనం చేయాలని పురపాలక సంఘం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీనికితోడు చట్టం ప్రకారం విద్యుత్‌బోర్డువారు పురపాలక సంఘానికి రు. 1 కోటి 40 వేల పన్నుకరిగారం చెల్లించవలసిఉంది. కాని ఈ మొత్తాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించాలని బోర్డు చూస్తోంది.



విజయవాడలో మురుగునీటి వినియోగ కేంద్రం



"సుప్రీమ్ కోర్టుకు ప్రత్యేక ప్రతినిధిని పంపనవసరం లేదు"

యు. పి. శాసనసభ-హైకోర్టు వివాదంపై జరిగే విచారణ విషయంలో లోక్‌సభ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ఉత్తరప్రదేశ్‌లో శాసనసభ, హైకోర్టులమధ్య ఏర్పడిన వివాదాన్నిపురస్కరించుకునిఉత్పన్నమైన సమస్యలపై రాష్ట్రపతి సూచనమేరకు సుప్రీమ్‌కోర్టు జరుపనున్న విచారణకు లోక్‌సభ ప్రత్యేక ప్రతినిధి నెవరినీ పంపనవసరం లేదంటూ సభాపతి శ్రీ హుకుంసింగ్ చేసిన నిర్ణయాన్ని సభవారు నేడు ఆమోదించారు.

ఉత్తర ప్రదేశ్‌లో వరసగా సంభవించిన కొన్ని ప్రత్యేక పరిస్థితులు మూలంగా సుప్రీమ్ కోర్టుకు నివేదించవలసిన అవసరత కలిగి నందున వివిధపక్షాల నాయకులలో నిన్న తాము జరిపిన సమాలోచనల పర్యవసానంగా ఈ నిర్ణయానికి వచ్చినట్లు సభాపతి తెలిపారు.

నిన్న జరిగిన సమాలోచనలు ప్రయోజనకరంగానేఉన్నా, విభిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయని శ్రీ హుకుంసింగ్ అన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్ సభాపతితో వివిధ పక్షాల నాయకులు నిన్న జరిపిన సమావేశంలో వ్యక్తమైన "విభిన్నాభిప్రాయాలు"ను ప్రస్తావించి, ఏకగ్రీవంగా ఒకనిర్ణయానికి వచ్చి ఉంటే బాగుండేదన్నారు,

శ్రీ కామత్ కొన్ని వివరణలు కోరే ప్రయత్నంలో ఉండగా, ఈ విషయాన్ని చర్చించవద్దని సభాపతి ఆయనకు, సభవారికి విజ్ఞప్తి చేశారు. 'ఈ విషయాన్ని చర్చించటం సభవారికిగాని, ఉత్పన్నమైన విషమ సమస్యకుగాని మంచిదికాదు.' అని ఆయన అన్నారు.

ఉత్తరోత్తరా కలిగే పరిణామాల దృష్ట్యా సభాపతి నిర్ణయంతరువాత మారే అవకాశం ఉన్నదా? అని శ్రీ కామత్ ప్రశ్నించగా, శ్రీ హుకుం సింగ్ ఇలా అన్నారు. "ఉత్తరోత్తరా కలిగే పరిణామాలనుగూర్చి నేను మాట్లాడే వీలులేదు."

(రాష్ట్రపతి సూచనపై సుప్రీమ్‌కోర్టు సోమవారంనాడు విచారణ ప్రారంభిస్తుంది.)

మూసినదినుండి 4 చెర్వులకు నీరు

పథకం అమలుకు మంత్రి ఏ. సి. కి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

ఒంగోలు, ఏప్రిల్ 3: మూసి నదినుండి వాసేపల్లిపాడు, అల్లూరు, వల్లూరు, పెల్లూరు చెర్వులకు నీరు సరఫరా చేసే పథకాన్ని సత్వరమే అమలు జరపవలసిందిగా జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ లాండా నారపరెడ్డి మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డికి విన్నవించారు.

మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి గత బుధవారం ఇక్కడకు రాగానే వారికి శ్రీ ఎం.వి.. సుబ్బారావు (ఉపాధ్యక్షులు), శ్రీ ఆదిపూరి వెంకటసుబ్బారావు (మున్సిపల్ కౌన్సిలర్) తదితరులు స్వాగతం చెప్పారు.

చెర్వులకు నీటి సరఫరా పథకానికి రు. 15 లక్షలు ఖర్చు కాగలదనియు, పైనాలుగు చెర్వులలో ఏ కొద్ది కాలమో తప్ప తక్కిన కాలమంతా నీళ్ళు లేక ఉండక పోవడంవల్ల ఆయకట్టు భూములలోని పంటలకు నష్టము కలుగుతున్నదనీ, గనుకపై పథకం అమలుకు తగు చర్యలు తీసుకొనవలెనని శ్రీ నారపరెడ్డి మంత్రికి విన్నవించుకున్నారు.

మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి స్థానిక నీటి సరఫరా పథకానికి సంబంధించిన 'ఫిల్టర్ బెడ్సు' ను చూచారు.

విశాఖపట్నంలో విద్యుద్దీపాలు

తరచు ఆరిపోవడం వల్ల ప్రజలబాధ

(స్వకీయ విలేకరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 3: పట్టణ నుంతానో, లేదా కొన్ని ప్రాంతాలలోనో విద్యుద్దీపాలు ఆరిపోవడం పరిపాటి అయింది. చాలా పేటల్లో ఈ లైట్లు ఆరిపోవటం, ప్రజలు బాధపడటం జరుగుతున్నది. అయితే అధికారులు మాత్రం లెక్క చేయటం లేదు.

స్వాతంత్ర్యం సాధించింది దేశానికి సేవచేయడానికే

అధికారంకోసం కాదని నెల్లూరు సభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వివరణ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, ఏప్రిల్ 4: స్వాతంత్ర్యాన్ని సాధించింది అధికారముకోసంకాదు. దేశానికి సేవ చేయడానికి. మన దైన్యస్థితిని మన పిల్లలకు రానివ్వరాదు. అందుచేత దేశంలో ప్రజాస్వామ్య సామ్యవాద పద్ధతి ప్రణాళికలను అమలుజరుపుతున్నాము. అని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నిన్న సాయంత్రం ఇక్కడ బహిరంగసభలో చెప్పారు.

స్థానిక వి.ఆర్. కాలేజీ మైదానంలో జరిగిన ఈ సభకు శ్రీ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సంజీవరెడ్డి శ్రీ కామరాజుకు స్వాగతం చెప్పి వారిని సదస్యులకు పరిచయం చేశారు. జిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు కీ.శే. మన్నేపల్లి హనుమంతరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

స్వతంత్ర పార్టీని విమర్శిస్తూ శ్రీ కామరాజు తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు. సామ్యవాద సిద్ధాంతము కొందరు ధనికులకు ఇబ్బంది కలిగించవచ్చు— మూడు పంచవర్ష ప్రణాళికల క్రింద కోట్ల రూపాయలు ఖర్చు చేయడమైనది. ఈ డబ్బు అంతా ఎక్కడ పోయింది? పేద ప్రజలకుపోలేదనేది స్పష్టము. కొద్ది మంది ధనికుల వద్ద చేరింది. ఈ డబ్బును వదులుకోవడం ధనికులకు ఇష్టము లేదు. ఆ డబ్బుపై పన్ను విధించడము కూడా వారికి గిట్టటము లేదు. ఈ కారణాల చేతనే స్వతంత్ర పార్టీ అవతరించినది. కాంగ్రెసుకు వ్యతిరేకంగా, ద్వేషముతో ప్రచారము చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చాలా ఉద్యమాలు ప్రారంభించాలని స్వతంత్ర పార్టీ చూస్తున్నది.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు పరైన పంథాలోనే నడుపబడుచున్నారు. నెల్లూరు జిల్యం లేకుండా మద్రాసు ప్రజలు బ్రతుకలేరు. స్వపరిపాలన లేనందున పూర్వ కాలంలో భారత్ దారిద్ర్యాన్ని అనుభవించింది. దారిద్ర్య నిర్మూలనకు గాంధీజీ జాతీయతను ప్రబోధించి దేశాన్ని ఒకటిగా చేశారు. దారిద్ర్యమునుండి విముక్తి పొందడానికి మనము వ్యవసాయాభివృద్ధిని సాధించాలి. పరిశ్రమలను ప్రారంభించాలి, విద్యావ్యాప్తిని సాధించాలి. మనకుఅపారము లోటుగాఉన్నది. మంచి పంటలు పండేట్లుగా భూమిని అభివృద్ధి పరచుకునేందుకు ఆధునిక పద్ధతులను అవలంబించాలి.

ధరలు ఆకాశాన్నంటుతున్నవి. అదేవిధంగా వ్యవసాయపు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నవి. గనుక తక్కువ రేటుకు వడ్లు అమ్మలేనందున ఉత్పత్తి దారును మనము అడుగలేదు. సాధ్యమైనంత వరకు ఉత్పత్తిదారులు వినియోగదారులు పరస్పరం సహకరించి న్యాయమైన ధరలను నిర్ణయించాలి.

ధరలు పెరుగుతున్నందుకు ప్రతిపక్షాలు విమర్శిస్తున్నవి. మనము పెట్టుబడి చేస్తున్నాము. అదే ధనాన్ని తిరిగి పెట్టుబడి చేస్తున్నాము. నగరవాసులకు వ్యవసాయ పద్ధతులు తెలియవు. మన అభివృద్ధికి ఇనుము ఆయిల్, బొగ్గు వగైరా కావాలి. వీటిని విదేశాలనుండి మనము కొనవలసి ఉంది. అందుకు నగదు చెల్లించాలి. ఈ సరుకులకు బదులుగా, మన దేశంలో ఉత్పత్తి చేయబడిన సరుకులను ఎగుమతి చేయవచ్చు. చక్కెర ఎగుమతి చేస్తున్నాము. అందుచేత దేశంలో చక్కెర కొరత ఏర్పడి, చక్కెర ధర పెరిగింది. కంట్రోలును ప్రవేశ పెట్టాము. ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వము హృదయపూర్వకంగా సహకరించాలి. వాడకం దారులు చక్కెర కొన్న వెంటనే బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారు. వ్యాపారులు కూడా వాళ్లను అనుసరిస్తున్నారు. విమర్శకులు ఇలాంటి చిన్న లోపాలను చూపి కాంగ్రెసు వారిని యత్నిస్తున్నారు.

అనితీతి ఉన్నదని మేము అంగీకరిస్తాము; ధర్మరాజు కాలంలోకూడా దుర్వర్తన లుండినవి.

భారత కమ్యూనిస్టులలో ఇప్పుడురెండు వర్గాలవారున్నారు. ఒకవర్గం వారు చైనాను బలపరచేవారు. మరో వర్గంవారు రష్యాను బలపరచేవారు.

చైనా— పాకిస్తాన్ దేశాలు చేస్తున్న కుతంత్రాల నెదుర్కొనేందుకు మనము రు. 500 కోట్లు ఖర్చు చేస్తున్నాము. ఆ రెండు దేశాలవల్ల మనకు బెదరలేకుండా ఉండివుంటే ఈ రు. 500 కోట్ల మొత్తమును విద్యకు, మన పిల్లలకు అన్నవస్త్రాలు సమకూర్చడానికి ఖర్చు పెట్టగలవారము. ప్రణాళికలకు మనము డబ్బు ఖర్చు చేసినప్పుడు, దేశ రక్షణకుకూడా ఖర్చుచేయాలి లేకపోతే మన ప్రణాళికలన్నీ విఫలమవుతాయి.

ప్రజాస్వామ్యము విజయవంతము అయ్యేందుకు మనకు ప్రతిపక్ష మవసరమే. అయితే నిర్మాణాత్మకంగా విమర్శించే ప్రతిపక్షము కావాలి. ఎప్పటికీ కాంగ్రెసు పార్టియే అధికారములో ఉండాలని నేను కోరడము లేదు. మంచి ప్రభుత్వానికి హామీనిచ్చే ఏ మంచి ప్రతిపక్షానికైనా పాలనాధికారాన్ని అప్పగించడానికి కాంగ్రెసు సిద్ధమే. పాకిస్తాన్— చైనాలను ప్రతిఘటించేందుకు కేంద్ర ప్రభుత్వము బలమైనదిగా ఉండాలి. ప్రతి ఒక్కరు దేశభక్తితో ప్రభుత్వములోనైనా కలుసుకోవాలి.''

అంతకు ముందు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నెల్లూరుకు రాగానే, రైలు స్టేషన్‌లో వారికి ముఖ్య మంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి, శాసనసభ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి, శ్రీ ఆలపాటి వెంకట్రావయ్య, శ్రీమతి సదాలక్ష్మి, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, డి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి, జిల్లాలోని శాసన సభ్యులు, శాసన పరిషత్ సభ్యులు, సమితుల అధ్యక్షులు స్వాగతం చెప్పారు.

అల్పసంఖ్యాకులపై పాక్ అత్యాచారాలు

బొంబాయి సభలో ముస్లింనాయకుల ఖండన

బొంబాయి, ఏప్రిల్ 3 : బొంబాయి నగరం సంస్థలో వివిధ సంస్థలకు చెందిన ముస్లిం నాయకులు అల్ప సంఖ్యాకులకు పాకిస్తాన్ కొనసాగిస్తున్న అత్యాచారాలను తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ మతైక సంకుచిత దృష్టిని విమర్శించారు.

రాజకీయ లక్ష్యాల కోసం మతాన్ని పాకిస్తాన్ ఉపయోగిస్తున్నదని అన్నారు. కాశ్మీర్ భారత దేశంలో భాగం అని విశదం చేస్తూ, ఆ సమస్య పట్ల పాకిస్తాన్ వైఖరిని ఖండించారు.

ఈ సభలో శ్రీయుతులు అబిద్ ఆలీ జఫర్‌భాయ్, జకీర్ హుస్సేన్ ఫరాకి, ఖాజీ హమీదుల్ అన్సార్ ప్రభృతులు ప్రసంగించారు.

మద్రాసు రాష్ట్ర నాల్గవ ప్రణాళిక

ముఖ్యమంత్రితో అశోక్ మెహతా చర్చ

మద్రాస్, ఏప్రిల్ 4 : ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా నేడు సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలముతో కలుసుకొని మద్రాసురాష్ట్ర నాల్గవప్రణాళిక రచనగూర్చి చర్చించారు. కుటుంబనియంత్రణకోసము 'వాసెక్టమీ' చేయించుకునేవారికి నగదుగ్రాంటు, సెంట్రల్ ఉదారముగా ఇవ్వాలనేభావము ఎక్కువగావున్నదని శ్రీ మెహతా అన్నారు. మద్రాస్‌లాంటి అభ్యుదయరాష్ట్రాలు ప్రణాళికాసంఘం పథకాలు తయారుచేసేవరకు వేచివుండకుండా పని జరుపుకుంటూపోవచ్చని ఆయన చెప్పారు.

పేదపిల్లలందరికీ ఉచిత విద్యాబోధన

ప్రభుత్వానికి కామరాజ్ సలహా: విజయవాడలో తమిళ పాఠశాలకు శంకుసాపన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 4 : ''వ్యయం భరించగల తాహతులేనివారందరి పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా విద్యాబోధన ఏర్పాటు చేయాలి. ఇది ప్రభుత్వ బాధ్యత'' అని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు ఇక్కడ తిరువళువర్ తమిళపాఠశాల భవనానికి శంకుస్థాపనచేస్తున్నారు.

''స్వాతంత్ర్యం పొందినప్పటినుంచీ దేశములో అన్నిరంగాలలోనూ పురోభివృద్ధి సాగిస్తోంది. ముఖ్యంగా విద్యారంగంలో ఈ అభివృద్ధి బాగా కనిపిస్తోంది. మన ఆలోచన లన్నింటిలో విద్యకే అగ్రస్థానం; ప్రజలలో సాధ్యమైనంతత్వరగా అక్షరాస్యత వ్యాపింపచేయడానికి అన్నిపథాల ప్రయత్నిస్తున్నాం. భారతదేశం చాలా పెద్దదేశం. అనేకభాషలిక్కడ ఉన్నాయి. మనమంతా ఒకదేశానికి చెందినవారమన్నభావం ప్రతివారిలోనూ బలపడాలి; ముఖ్యంగా విద్యార్థులలో ఇలాంటి సమైక్యత ''సెంపాదారి'' చేలామంది తలిదండ్రులు పిల్లల స్కూలుఫీజులు చెల్లించగలరు. కాని పుస్తకాలువగైరా కొనడం వారికి కష్టంగా ఉంటోంది. ముఖ్యంగా తక్కువ ఆదాయం వచ్చేవర్గాలవారు చాలా బాధపడుతున్నారు. ఇటువంటివాళ్ల పిల్లలందరికీ ఉచితంగా విద్యాబోధన ఏర్పాటుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది'' ఒక్క విద్యాబోధనేగాకుండా మధ్యాహ్నభోజనం, బట్టలు వగైరాకూడా ప్రభుత్వం సమకూర్చాలి'' త్వరలోనే అందరికీ ఉచిత విద్యాసౌకర్యం కల్పించగలస్థాయికి దేశం వస్తుందని ఆశిస్తున్నా'' అని శ్రీ కామరాజు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ విషయం ప్రస్తావిస్తూ, శ్రీ సంజీవరెడ్డి నాయకత్వాన రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధిచెందిందనీ, సంజీవరెడ్డి మంత్రి అయిన కారణాన ఆయన ప్రజాసేవకు అంకితమై, తనవారనుకూలంగా తగినవ్యక్తి బ్రహ్మానందరెడ్డిని నియమించడంచేత ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగుతుందనటంలో సందేహం లేదని కామరాజ్ అన్నారు.

కాంగ్రెసువారి ప్రవర్తన గురించి మాట్లాడుతూ ''ప్రతిచోటా కాంగ్రెసువారికి అధికారం సిపాస ఎక్కువ అన్న అభిప్రాయం జనంలో ఏర్పడింది. అయితే నేను, సంజీవరెడ్డి అలా అనుకోడంలేదు. అధికారం అన్నది ఒక అంగీలాంటిది. అవసరంలేనప్పుడు తీసివేయవచ్చు. అవసరాన్ని పురస్కరించుకుని సంజీవరెడ్డి ప్రజాసేవకోసమని అధికారం త్యజించారు. అలాగే అవసరంవస్తే ఎప్పుడూ వెనుకంజవేయం ఏ హోదాలో జడితే ఆ హోదాలో ప్రజాసేవచేయడానికి సిద్ధంగా ఉన్నారు.'' అని శ్రీ కామరాజ్ అన్నారు.

ఈ తమిళపాఠశాల, ఈ పాఠశాలను నడపుతూ, తెలుగువారిలో సోదరులవలె కలసి మెలసి పనిచేయడానికి నారు చేస్తున్నప్రయత్నం పలిచాలని శ్రీ కామరాజ్ తు భా కాంక్షలు తెలిపారు.

అంతకుముందు సంఘం అధ్యక్షుడు వి. చిదంబరం, కోశాధికారి రామస్వామి, తదితర కార్యనిర్వాహకవర్గ సభ్యులు కామరాజుకు స్వాగతమిచ్చారు. శంకుస్థాపనోత్సవానికి శ్రీనంజీవరెడ్డి అధ్యక్షతవహిస్తూ, ఆంధ్ర మద్రాసురాష్ట్రాల మధ్య ఏకరంగంలో చూచినా అన్యోన్యత ఎక్కువగాఉందని, ఆంధ్రదేశంలోగల తమిళులకు మాతృభాషలో విద్యాభ్యాసానికి అన్ని సౌకర్యాలు కల్పించగలమని హామీ ఇచ్చారు. ఇటువంటి సౌకర్యాలు కల్పించిన సందర్భాలు కొన్ని ఉదాహరించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉత్సవాన్ని ప్రారంభిస్తూ కామరాజ్ నిరాడంబరత్వాన్ని, ఆయన త్యాగాన్ని దేశానికి చేసిన సేవను ప్రశంసించారు. కామరాజ్ నాయకత్వాన దేశం ఇంకా పురోభివృద్ధి సాధిస్తుందనడంలోసందేహంలేదన్నారు. తమిళులు మాతృభాషలో విద్యాభ్యాసానికి సహాయం చేస్తున్నామన్నారు. మంత్రులు అప్పారావు, ఆలపాటి వెంకటామయ్య, పి. పి. సి. అధ్యక్షులు, ఫెర్నెస్ బుద్ధుప్ ఇంకా పలువురు ప్రముఖులు హాజరైనారు.



బెంగుళూరులోని "ఇండియన్ టెలిఫోన్ ఫ్యాక్టరీ"ని ఇరాక్ అధ్యక్షుడు శ్రీ ఆరిఫ్ మార్చి 30-వ తేదీన సందర్శించినప్పటి చిత్రం.

ప్రణాళికా ప్రయోజనాలను రైతులకు లభింపచేయాలి

కాంగ్రెసు వారికి కామరాజ్ ఉద్బోధ

విజయవాడ, ఏప్రిల్ 4: రైతులు, నన్నకారు రైతుల ప్రయోజనానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పంచవర్ష ప్రణాళికల క్రింద తీసుకుంటున్న వివిధ చర్యలు వారి తెలువంటి ప్రయోజనాన్ని కలుగచేయటం లేదని కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ నేడిక్కడ వెల్లడిచేశారు. చదారులు, పలుకుబడికల వర్గం వాటిని తమ ప్రయోజనాలకోసం బాగా వాడుకుంటున్నారని, గ్రామస్థులపై దెబ్బతీస్తున్నారని ఆయన అన్నారు. ఈ పరిస్థితికి ముగింపుతెచ్చి పేద రైతులకు మేలు కలిగేట్టు చూడటం ప్రతి కాంగ్రెసు సభ్యుని ప్రాథమిక విధి అని ఆయన తెల్పారు.

శ్రీ కామరాజ్ నేటి ఉదయం ఇక్కడ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కార్యవర్గం సభ్యులను, జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులను మర్యాదించి ప్రసంగించారు.

శ్రీ కామరాజ్ ఇంకా యిలా అన్నారు.

''కాంగ్రెసు నిధులకు ధనికులు యిచ్చే పెద్ద మొత్తాలపై ఆధారపడకుండా ప్రజల వద్దనుండి చిన్న చిన్న మొత్తాలను వసూలు చేయటం అవసరం.

''గత సర్వసన్నికల సమయంలో తమిళనాడు కాంగ్రెసు ఈ పద్ధతిని రెండుజిల్లాల్లో ప్రవేశపెట్టింది. చిన్న చిన్న మొత్తాలు చేరి చాలా పెద్ద మొత్తం వచ్చింది. వ్యవధిలేక ఈ పథకాన్ని ఇతర జిల్లాల్లో ప్రవేశపెట్టలేదు.

''ఈ విషయమై కార్యావరణకు సంబంధించిన సమిష్టి కార్యక్రమాన్ని రూపొందించటానికి, కాంగ్రెసులో సభ్యులను చేర్చుకోవటానికి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల కార్యవర్గాలు సమిష్టి సమావేశాన్ని జరపాలి.

''సభ్యులను చేర్చుకునే పనికి కాంగ్రెసు కార్యకర్తలు ఏటా మూడువేలలను కేటాయించుకోవాలి.''

''స్వాతంత్ర్యాన్ని సాధించటంతో కాంగ్రెసు బాధ్యత తీరిపోలేదు. ప్రజలకు అన్నవస్త్రాలు, గృహ, విద్యా సౌకర్యాలవంటి అవసరాలను తీర్చినప్పుడు కాంగ్రెసు ప్రజాస్వామ్యం సామ్యవాదల లక్ష్యసాధనలో త్వరిత గతిని ముందుకు సాగగలదు.

''కాంగ్రెసును గ్రామస్థాయిలో పటిష్టం చేయటం అవశ్యకం. కాంగ్రెసువారు గ్రామాలలో పర్యటించి అచ్చట ప్రజలకోసం పాటుపడాలి. గ్రామస్థులు తమవంటకుతగిన ప్రతిఫలాన్ని పొందటానికి సరియైన విజ్ఞప్తులను ప్రయత్నాలు వేసుకోలేరు. ఇందులో కాంగ్రెసు కార్యకర్తలు వారికి సాయపడగలరు.

తక్కువ ఉత్పత్తి ఎక్కువ ధరలు

''ధరల పెరుగుదలకు అసలుకారణం ఉత్పత్తిలో ఉన్నలోటు ఉత్పత్తిదారుకు లాభాలొచ్చాయి, ప్రతిఫలాన్ని అందిచేస్తేనేకప్ప ఉత్పత్తి పెరగదు. ప్రభుత్వం ధరలను నిర్ణయించటంతోపాటు రైతుకు విక్రయం, నిల్వ, పరవతి సౌకర్యం మున్నగు సౌకర్యాలను కల్పిస్తూ నిర్ణయించిన ధరకు అతడు తన పంటను అమ్ముకునేట్టు చూడాలి. ఆటువంటి కట్టుదిట్టాలు లేకపోతే రైతు మిల్లర్లకు, దళారులకు బహు తక్కువధరలకు అమ్ముకోవాల్సి వస్తుంది.

''కాంగ్రెసు ఇదివరలో ఎంతబలంగా ఉన్నదో ఇప్పుడూ అంత బలంగానే ఉన్నది. కాంగ్రెసు వారిమధ్య ఉన్న స్వల్పమైన అభిప్రాయ భేదాలను, సంస్థపై దెబ్బతీయటానికిగాను ప్రతిపక్షాలవారు పెద్దవిగాచేసి చూపిస్తున్నారు. కాంగ్రెసువారు ప్రతిపక్షాలవారి ఎత్తులకు భయపడకుండా ప్రజల మేలుకు రెట్టింపు శక్తుత్యాపాలతో నిస్వార్థమైన సేవచేయాలి. దేశం ఇప్పుడు పెద్ద సమస్యలను—దేశ సమస్యలు, అంతర్జాతీయ సమస్యలు—ఎదుర్కొంటున్నది. ఈ తరుణంలో బలమైన కేంద్ర ప్రభుత్వం అవసరం. కేంద్రంలోనివారికి బలమివ్వటానికి కాంగ్రెసువారు చేయగల్గినదంతా చేయాలి.

''ఇంతవరకు సాధించిన విజయాలను, భవిష్యత్తులోని అభివృద్ధి కార్యక్రమాలనుగూర్చి ప్రజలకు వివరించటానికి తరచు బహిరంగ సమావేశాలు, పూర్తిగింపులు జరిపి ప్రజలతో సన్నిహిత సంబంధాలను ఉంచుకోవటం అవసరం.''

(ప్రారంభంలో రాష్ట్ర రెజిస్ట్రేషన్ కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసును యింకా పటిష్టం చేయవలసి ఉన్నదని ముఖ్యంగా రామన్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఇది మరింత అవసరమని వొక్కి వక్కాణించారు,

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ సంజీవరెడ్డి అభిప్రాయాలను బలపరిచారు.

పి. పి. సి. అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య సమావేశానికి అధ్యక్షతవహించారు.

ప్రారంభంలో మంత్రులు, ప్రముఖ కాంగ్రెసు సభ్యులు శ్రీ కామరాజ్‌కు పూలమాలలు సమర్పించారు. శ్రీ కామరాజ్ నేటి ఉదయం నెల్లూరునుండి ఇక్కడకు వచ్చారు. ఆయనకు ఘన స్వాగతం యివ్వబడింది.

భారత్ పాక్ హోం మంత్రుల సభ

చర్చకు రాగల అంశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 : భారత పాకిస్తాన్ దేశీయాంగమంత్రుల సమావేశం ఏప్రిల్ 7 వ రాష్ట్రపతి భవనంలో ప్రారంభమౌతుంది.

ఉభయదేశాలలోనుండి మతోద్రేకాలను తగ్గించి సామరస్యాన్ని సాధించడంకోసం జరుగుతున్న ఈ సమావేశంలో శ్రీ నందా, ఖాన్ బహాదుర్ బల్లా ఖాన్‌లతోసాటు ఉభయదేశాల ఉద్యోగులు గూడా చాలామంది పాల్గొంటారు.

స్వాగతోపన్యాసాలైన తర్వాత ఉభయదేశాల ప్రతినిధివర్గాలు ఎజెండాపై ఆమోదాన్ని సాధించుకోవలసి వుంటుంది. అప్పుడు చర్చలు ప్రారంభం అవుతాయి. ఈ సమావేశం 9 తేదీదాకా జరుగుతుందనుకుంటున్నారు.

ఈ సమావేశంలో చర్చకువచ్చే అంశాలలో మతకల్లోలాలసమస్య, మతసామరస్య సాధనకు మార్గాల అన్వేషణ, శరణార్థుల సమస్య, అక్రమంగా వలసదార్ల సమస్య, శరణార్థి ప్రవాహాన్ని అరికట్టడానికి చర్యలు మొదలైనవి వుండగలవని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో భారతదేశం పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులకు ధైర్యంకల్గే పనులను దిశ్యాసంకలిగే పనులను అదేశం ఆవలంబించాలని గట్టిగా కోరుతుందని తెలుస్తున్నది. నెహ్రూ—లియాఖత్ ఒప్పందంప్రకారం అల్పసంఖ్యాకుల హక్కులను రక్షించాలని కోరగలదని గూడా తెలుస్తున్నది.

పాకిస్తాన్‌నుంచి బయటికివచ్చే అల్పసంఖ్యాకులపై పాకిస్తాన్ ఎన్నో నిర్బంధాలు విధిస్తున్నది. ఎన్నోఇబ్బందులు పెడుతున్నది. ఇప్పుడు ఈ సమావేశంలో భారతదేశం పాకిస్తాను ఆ నిర్బంధాలను ప్రతిబంధకాలను తొలగించవలసిందిగా పాక్ ప్రతినిధులను కోరవచ్చునని గూడా తెలుస్తున్నది.

పాకిస్తాన్ విధిస్తున్న నిర్బంధాల ప్రకారం అల్పసంఖ్యాకు తెవ్వరూ చరవరాస్తులను అమ్ముకోకూడదు. నగలుకూడాఅమ్ముకోకూడదు డబ్బునుగాని, ఇతరమైన విలువగల సామగ్రులనుగాని వెంటపెట్టుకు పోకూడదు.

అల్పసంఖ్యాకులను బ్రతిమాలి, ఒప్పించి దేశంలో ఆపుకోడంచేత కాకపోతే, వారిని స్వేచ్ఛగా, గౌరవప్రదంగా బయటికి వెళ్లనివ్వాలని భారతదేశం ఈ సమావేశంలో వాదించగలదను కుంటున్నారు.

భారతదేశం వస్తున్న శరణార్థుల ప్రవాహాన్ని పాకిస్తాన్ అరికట్టలేని పక్షంలో భారతదేశం ఈ విషయమై తీవ్రవైఖరిని అవలంబించవలసి వస్తుందని అధికార ప్రతినిధులు పూర్తిమీ స్పష్టం చేసివున్నారు. కాశ్మీర్ సమస్య తేలేదాకా భారత పాకిస్తాన్‌ల వ్యవహారాలు ఇప్పటిలాగే వుంటాయని శ్రీ భుట్టో చేసి వున్న ప్రకటనకు ఇక్కడి అధికార వర్గాలవారు అభ్యంతరం తెలియజేస్తున్నారు. పాకిస్తాన్ నుంచి అల్ప సంఖ్యాకులను గెంటివేయడమే ఆదేశం లక్ష్యం అని భారత్‌కువున్న అనుమానం శ్రీ భుట్టో ఈ ప్రకటనవల్ల దృఢపడుతున్నట్లు గూడా వీరు చెబుతున్నారు.

పాకిస్తాన్‌నుంచి అక్రమంగా భారతదేశంలో ప్రవేశించిన ముస్లింలను తిప్పి పంపివేస్తూ వుంటే, భారతదేశం అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలనుండీ ముస్లింలను గెంటివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రచారంచేస్తున్నది. అందువల్ల ఈ సమావేసంలో ఈ విషయమై ప్రస్తావించి, అక్రమంగా భారతదేశంలో ప్రవేశించిన ముస్లింలను, పరిత్యేన ప్రయాణ పత్రాలు లేకుండా వచ్చిన వారిని, వచ్చేవారిని, తిప్పి పంపించే అధికారం భారత్‌కు వున్నదని భారత్ ప్రతినిధివర్గం వాదిస్తుంది. ఈ విషయంపై ఎటువంటి ఒప్పందం కుదిరినా, అది ఈ అక్రమ వలసదార్ల గెంటివేతకు అనుగుణమైనదిగాను, అగౌంటేహక్కు భారత్‌కు వున్నట్లు గుర్తించేదిగాను వుండవలసి వుంటుందని ఇక్కడి అధికార వర్గాలవారు అంటున్నారు.

ఇటువంటి అక్రమ వలసదార్లు త్రిపురలో దాదాపు 50 వేల మంది దాకా, అస్సాంలో 3 లక్షల దాంది దాకా, పశ్చిమ బెంగాల్‌లో 6 లక్షలమందిదాకా వున్నట్లు తెలియవస్తున్నది. పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకులు ఆర్థికపరిస్థితులు ఆధ్వాన్నంగా వున్నందువల్ల, వీరు ఎన్నడో భారత్‌లో ప్రవేశించి వున్నట్లు చెప్పబడుతున్నది.

కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత నాయకత్వానికి క్షీణగతి

బసవపున్నయ్య ఉద్ఘాటన; వామపక్షీయుల సభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: 'డాంగే ఉత్తరాల' సమస్యతో నిమిత్తం లేకుండానే కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత నాయకత్వానికి రాజకీయ, వ్యవస్థాగత క్షేత్రాలలో పట్టు సడలిపోతున్నట్టు ఇంతవరకు తమకువచ్చిన వార్తల ఆధారంగా చెప్పగలుగుతున్నామని పార్టీలోని వామపక్షీయుల ప్రతినిధి శ్రీ ఎం. బసవపున్నయ్య పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

పార్టీ వామపక్షీయులు ఇక్కడ సమావేశమవుతున్నారు. నేడు వారు 8 రాష్ట్రాలు పంపిన రాజకీయ నివేదికలను పరిశీలించారు. ప్రత్యర్థి నాయకత్వానికి పోటీగా తమ కెంత బలం ఉన్నదో వామపక్షీయులు మదింపు వేయదలిచారు.

ఈసభ్యులు పార్టీలో స్థైర్యాన్ని సాధించటానికి కృతనిశ్చయులై ఉన్నారని, పార్టీలో సంఘీభావం నిలబెట్టటానికి పార్టీలో ప్రజాస్వామికసద్ధతిలో చర్చలు జరుపుకోవటానికి పార్టీనాయకులపై వత్తిడి తెచ్చేందుకు కూడా ఆత్రుతపడుతున్నారని శ్రీ బసవపున్నయ్య తెల్పారు.

డాంగే ఉత్తరాలకు సంబంధించిన సమస్యలను తామింకా చర్చించలేదని, అయితే అవి నిజమైనవని వామపక్షీయులకు నమ్మకం కుదిరిందని ఆయన చెప్పారు.

ఈ రెండు ప్రత్యర్థి వర్గాలమధ్య తలెత్తిన అభిప్రాయభేదాలు తొలగిపోయే అవకాశం ఉన్నదా అనిప్రశ్నించగా తాము క్రిందటేడు జాతీయ సంఘానికి సమర్పించిన ఐక్యతా 'ప్రతిపాదనల' ఆధారంగా వాటిని తొలగించుకోవచ్చునని ఆయన అన్నారు.

సెక్రటరియేట్ ప్రకటన

వామపక్షీయుల సమావేశం జరుగుతున్న సమయంలో పార్టీ కేంద్ర సెక్రటరియేట్ పార్టీ కార్యాలయంలో సమావేశమైంది. వామపక్షీయుల సమావేశం వేరుబాటును కోరుతున్నవారి సమావేశమని, కొత్తగా ఒక ప్రత్యర్థి కమ్యూనిస్టు పార్టీని నెలకొల్పటానికి జరుగుతున్న సమావేశమని వారు ప్రకటించారు. పార్టీ సమైక్యతను కాంక్షించేవారంతా దీనిని గుర్తించరాదని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పార్టీనుండి చీలిపోవ గోరుతున్న వీరిపై పార్టీ నాయకత్వం కఠినమైన క్రమశిక్షణా చర్యలు వేటినీ తీసుకోలేదని, వారు తమ పోరాటమును దిద్దుకోవటానికి అవకాశం ఇచ్చిందని ప్రకటన తెల్పింది. ఈ ప్రత్యర్థి 'పార్టీ'కి స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

నందాతో జ్యోతిబాసు

బెంగాల్ 'సెంట్రిస్టు' నాయుడు శ్రీ జ్యోతి బాసు మరికొంతమంది దేశీయాంగ మంత్రి శ్రీ నందాను కలుసుకుని వారితో తూర్పు పాకిస్తాన్ కాందిశీకుల సమస్యను గూర్చి మాట్లాడారు.

శ్రీ డాంగే విషయంలో వామపక్షీయులు ఏమి చేయదలిచారని శ్రీ నందా ప్రశ్నించారు. ఆ లేఖలు నిజమైనవో, కావో ఆ విషయంపై ఆధారపడి ఉంటుందని, అలా నమ్మటికి అవసరమైన సైళ్ళు దొరకలేదని, అవి దేశీయాంగ మంత్రివద్ద ఉన్నట్లు తెలుస్తున్నదని శ్రీ జ్యోతిబాసు తెల్పారు.

తన సమక్షంలో ఎవరెవరు ఆ సైళ్ళను చూడాలనుకుంటున్నారో వారి పేర్లు జాబితాను ఇవ్వమని శ్రీ నందా అన్నారని తెలుస్తున్నది.

'సెంట్రిస్టుల' చర్యలగూర్చి ప్రస్తావించి వారిలో ఎవరినైనా మీరు కలుసుకున్నారా అని అడుగగా శ్రీ డాంగే లేదని, నేటిరాత్రి పి. టి. ఐ. విలేఖరికి వెల్లడి చేశారు. వారు తీసుకోదలచిన చర్యనుగూర్చి వార్తా పత్రికలలో చదివామని ఆయన తెల్పారు. అనతికాలంలో చైనా, ఇండోనీషియా కమ్యూనిస్టుల కోరికను అనుసరించి, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు తెచ్చేవారంతా సమావేశం కానున్నట్టు కనబడుతున్నదని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ సెక్రటరియేట్ ప్రకటన ఏకగ్రీవంగా ఆమోదింపబడినట్లు తెల్పబడింది.

శ్రీ భూపేష్ గుప్తా సమావేశానికి హాజరు కాలేదు. డాంగే లేఖలు దొంగలేఖలని పేర్కొంటూ ఇదివరలో సెక్రటరియేట్ చేసిన ప్రకటన శ్రీ గుప్తా, శ్రీ ఏ.సి. జోషీలకు నచ్చలేదని తెలిసింది.

ఉభయ వర్గాల అనుయాయులతో చర్చలు జరిపి ఈ క్లిష్ట పరిస్థితిని తప్పించటానికి 'సెంట్రిస్టులు' తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. డాంగే 'లేఖల' కు సంబంధించిన సమస్యలను రాజకీయ, వ్యవస్థాగతసమస్యలను ఒకదానితో మరొకటి కలపకుండా వేరు చేసే విషయమై ఒప్పందం కుదిరితే దీని పరిష్కారానికోమార్గాన్ని కనుగొనవచ్చునని వారు భావిస్తున్నారు.

ఇటువంటి చర్యను తీసుకుంటున్న వారిలో శ్రీ జ్యోతిబాసు, శ్రీ భవానీసేన్, శ్రీ రాజేశ్వర రావు, శ్రీమతి రేణుచక్రవర్తి ప్రభృతులు ఉన్నారు.

షేక్ అబ్దుల్లా విడుదల కారణం

సాదిక్ ప్రకటన

జమ్ము, ఏప్రిల్ 3 : రాష్ట్రాన్ని ప్రస్తుతం

గర్భిణీస్త్రీసహా ఇద్దరు టీచర్లు; 38 మంది బాలికలు దుర్మరణం

మధురై పాఠశాల భవన ప్రమాదం వివరాలు: 137 మంది గాయపడినవారిలో 60 మందికి అపాయస్థితి

మధురై, ఏప్రిల్ 5:

ఇక్కడ నగర మధ్యభాగంలోఉన్న మణినగరంవద్ద నిన్నమధ్యాహ్నం మూడంతస్తుల పాఠశాల భవనం కూలిపోయిన ఫలితంగా సంభవించిన ఘోరప్రమాదంలో ఒక గర్భిణీతోసహా మొత్తం 40 మంది మరణించినట్లు తెలుస్తున్నది. ఆ గర్భిణీస్త్రీ, ఉపాధ్యాయిని. మృతులలో ఒక పురుష ఉపాధ్యాయుడు గూడా ఉన్నారు. మిగిలిన 38 మంది విద్యార్థినులు.

ఈ ప్రమాదంలో యింకో 128 మంది స్పృహ తప్పియున్నారు. నగరపు నాలుగుమూలల యిద్దరు టీచర్లు ఉన్నారు.

సరస్వతీ హైస్కూలుకు కొత్తగా నిర్మించి కట్టిన మూడంతస్తుల భవనానికి ఒక విభాగం కూలిపోవటంతో యీ ప్రమాదం సంభవించింది.

ప్రైవేటు యాజమాన్యంలోని యీ పాఠశాలలో హయ్యర్ ఎలిమెంటరీ దశవరకు బాలికల సెక్షను నడుపబడుతున్నది. బాలబాలికలు కలిసి చదువుకుంటున్న పాఠశాలయిది.

మృతులను, క్షతగాత్రులను ప్రమాదం జరిగిన స్థలంనుంచీ ప్రభుత్వ ఎర్స్కిన్ ఆస్పత్రికి తరలింపటానికి, సెంట్ జాన్ అంబులెన్స్, మదురై మిల్సు, అగ్నిమాపకదళము క్రిస్టియన్ మిషన్ ఆస్పత్రులవారు, ఆరు గంటలపైగా తమ అంబులెన్స్ శకటాలను నడుపవలసి వచ్చింది.

ఈ సహాయ చర్యలు సాయంత్రం 5—30 నిముషాలకుముగిసినవి. రామ్నాడ్‌జిల్లా పర్యటన నుంచి తిరిగి వస్తున్న రాష్ట్ర ఆంతరంగిక శాఖ మంత్రి శ్రీ పి. కక్కన్, ప్రమాద స్థలాన్ని దర్శించారు.

వీకటి పడటంతోనే ఆ ప్రదేశంచుట్టూ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి ఎక్కువ కాంతివంతమైన విద్యుద్దీపాలను అమర్చారు.

భవనం కూలిపోయిన సమయంలో ప్రైవేటు యాజమాన్యంలోని సరస్వతీ గరల్స్ హైస్కూల్‌కు చెందిన 400 మంది విద్యార్థినులు, త్వరలో ప్రారంభం కానున్న సంవత్సరాంతపు పరీక్షల దృష్ట్యా ఏర్పాటు చేయబడిన ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు.

భవనం కూలటానికి ముందు మర మర ధ్వనిలాంటిది ఒకటి వినిపించిందనీ, ఆ శబ్దం బయలుదేరటంతోనే చాలామంది విద్యార్థినులు క్లాసు గదుల నుంచి బయటకు పరుగుతీశారనీ పోలీసులు తెలియజేశారు. వారు గనుక, అట్లా చేసివుండకపోయినట్లయితే యింకా చాలా మంది మరణించి వుండేవారని భావించబడుతున్నది. మొదటి అంతస్తు, రెండవ అంతస్తు పూర్తిగా నేలమట్టమైనాయి.

ఆస్పత్రి డాక్టర్లు, నర్సులే కాకుండా, స్థానిక వైద్యశాలల విద్యార్థులుగూడా క్షతగాత్రులకు చికిత్స చేస్తున్నారు.

ఆస్పత్రివద్ద వరుసగా ఉంచిన 40 శవాలను, దుర్భరశోకంతో అక్కడ విలపిస్తున్న మృతుల తలిదండ్రులు తదితర బంధువర్గాన్ని చూచిన పి. టి. ఐ. విలేకరి, హృదయ విదారకమైన ఆ దృశ్యాన్ని చూచి నిర్విణ్ణులైనారు.

ఈ పాటశాల భవనం కూలిపోయిందన్న సమాచారాన్ని, పోలీసు కంట్రోలు శకటంలో పోతున్న కానిస్టేబుల్ సంతానం ప్రచారంగా తెలియబరచారు.

విపరీతంగా దుమ్మురేగటం చూచిన శ్రీ సంతానం, వెంటనే పోలీస్ కంట్రోల్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. తరువాత కొద్ది నిముషాల్లో స్థానిక పోలీసులు, అగ్నిమాపకదళము మునిసిపల్ అంబులెన్సు శకటాలు హుటాహుటిన ప్రమాదం జరిగిన స్థలానికి ఉరికి సహాయ కార్యక్రమాన్ని ప్రారంభించాయి.

కూలిపోయినభాగం లాలూకు శిథిలాలను అక్కడనుంచి తొలగించేసరి సాయంత్రం 5—30 నిమిషాలకు పూర్తి అయింది.

క్షతగాత్రులలో 60 మంది తీవ్రంగాగాయపడ్డారు.

ఎర్స్కిన్ ఆస్పత్రి డీన్ డా. సి. కె పి మీనన్ మాట్లాడుతూ, ఆస్పత్రిలో చేర్చబడినవారిలో కొంతమందికి తలమీదనూ, గాయాలు తగిలినట్లు తెలిసారు. కొంతమందికి శరీరం అంతటా అనేకచోట్ల ఎముకలు విరిగాయనీ, దాదాపు అందరి కాళ్లల్లోను ఫ్రాక్చర్లున్నాయనీ అయన చెప్పారు. కంటి వైద్యులు, ఆ యినుకను తీసివేసారన్నారు.

అనుభవజ్ఞులైన పలువురుశస్త్రవైద్యులు, వారి సిబ్బంది ఆరు జట్లుగా క్షతగాత్రులకు చికిత్సచేశారు.

ఈ ఘోరవిపత్తుకు గురియైన వారి శవాలు సాయంత్రం 6 గంటలకు, వారి వారి బంధువులకు అప్పగించబడ్డవి.

రాష్ట్ర ఆంతరంగికశాఖ మంత్రి శ్రీ పి. కక్కన్, శాసనసభ్యులు శ్రీ వి. శంకరన్, యింకా యితర ప్రముఖులు, ఆస్పత్రికి వెళ్లి, గాయపడినవారి పరిస్థితినివారించి తెలుసుకున్నారు.

రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ సంతాప సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, యీ ఘోర ప్రమాదంలో కష్టనష్టాలకు గురియైన వారి పట్ల సానుభూతి తెలుపుతూ, మద్రాసు ముఖ్యమంత్రికి ఒక సందేశం పంపించారు.

స్కూలుభవనం కూలిపోయినఫలితంగా సంభవించిన దారుణ ప్రమాదంలో అనేకమంది బాలికలు మరణించినందుకు తీవ్ర సంతాపం తెలుపుతూ మధురై—రామ్నాడ్ వాణిజ్యమండలి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మద్యనిషేధానికి అనుకూల పరిస్థితి

భారత్‌లో ఉన్నట్టు మొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: మద్యనిషేధాన్ని మన మతం, సంప్రదాయం, సంస్కృతి సమర్థిస్తున్నందువల్ల భారత్‌లో మద్యనిషేధ విధానాన్ని అమలుచేయటానికి అత్యంతానుకూలమైన పరిస్థితి ఉన్నదని అఖిలభారత మద్యనిషేధ సంఘాధ్యక్షుడు శ్రీ మొరార్జీ దేశాయ్ వెల్లడించారు.

ఏప్రిల్ 6 నుండి 13 వ తేదీవరకు మద్యనిషేధ సప్తాహం జరుగుతుంది. ఆ సందర్భంలో ఒక జజ్ఞప్తి చేస్తూ శ్రీ మొరార్జీ, గాంధీ త్రాగుడుకు వ్యతిరేకంగా విడువకుండా నడిపిన ఉద్యమం జనసమూహాలపై విశేషమైన ప్రభావాన్ని చూపిందని, సాంఘిక, ఆర్థికాభివృద్ధికి మద్యనిషేధం అవసరమని ప్రజలు గుర్తించారని తెల్పారు.

దేశంలో కొంతమంది విద్యావంతులకు మద్యనిషేధం విషయమై పట్టుదల సడలినట్టు కనబడుతున్నదని, వారు మద్యనిషేధాన్ని తొలగించటానికి చక్కని పథకంతో కూడిన ఉద్యమాన్ని ప్రారంభించారని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు. వారు నినదించే అనేక వాదాలను, సూక్ష్మంగా పరిశీలిస్తే, వివేకవంతులను ఎంతమాత్రం నమ్మించలేవు అని ఆయన తెల్పారు.

మన్నెపల్లి హనుమంతరావు సేవ

బహిరంగసభలో చిత్రపటావిష్కరణ

నెల్లూరు, ఏప్రిల్ 4: శాసనసభా కాంగ్రెసు పక్షము నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న బహిరంగసభలో కీ. శే. మన్నెపల్లి హనుమంతరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

"ధనమదాంధులైన వ్యక్తుల చిత్రపటాన్ని ఆవిష్కరించుట కన్న స్వార్థము లేకుండా సేవ చేసిన వారి చిత్రపటాన్ని ఆవిష్కరించడము చాలా సంతోషముగా ఉన్నదని అన్నారు. శ్రీ హనుమంతరావు గొప్ప సేవ చేశారని చెప్పారు. (స్వ. వి)

శిస్తు వ్యతిరేక ఆందోళన

హైదరాబాద్, ఏప్రిల్ 4: ఆదనపు శిస్తుకు వ్యతిరేకముగా కరీంనగర్, కృష్ణా, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలో ఆరుచోట్ల ఏప్రిల్ 3 వ తేదీన ఆందోళన జరిగింది. చిత్తూరుజిల్లా చిన్నగొట్టిగల్లులో దేశరక్షణ నిబంధనల క్రింద 9 మందిని అరెస్టుచేశారు.

అణ్వస్త్రనిషేధాన్ని కోరుతూ ఇటీవల లండన్‌లో ప్రదర్శనలు జరిపారు. పార్లమెంట్ స్క్వేర్‌లలో రెండు సి. ఎన్. డి. ఉరేగింపులవారు కలిసినప్పటి చిత్రం.

కుర్చేలావద్ద రైలు పెట్టెలో సంఘర్షణ వివరాలు

లోక్‌సభలో దానప్ప ప్రకటన

పీనల్‌కోడ్ క్రింద కేసు నమోదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: మార్చి 26 న కుర్చేలాలో జరిగిన రైలుపెట్టెలో సంఘర్షణ వివరాలను నేడు రైల్వే మంత్రి శ్రీ దానప్ప లోక్‌సభలో ప్రకటించారు. హాజ్ యాత్రికులకు సురక్షిత ప్రయాణాలకు పోలీసు రక్షణ, రైల్వే రక్షణ సమకూర్చడానికి అన్ని చర్యలు తీసుకొనబడుతున్నట్లు గూడా ఆయనపేర్కొన్నారు.

కుర్చేలా సంఘటనపై శ్రీ పి. కేశవ్ ఒక అవధాన తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానిపై రైల్వేమంత్రి ఈ ప్రకటనచేశారు. ఈ ప్రకటనలో ఆయన ఇంకాఇట్లాచెప్పారు.

"ఈ తగాదా ప్రారంభమైనప్పుడు ఒక కాన్‌స్టేబుల్, ఒక స్త్రీ అక్కడకు అక్కడ మరణించారు. ఆ తర్వాత కుర్చేలా స్టేషన్‌లో తగాదా కొనసాగింది. అప్పుడు మరో ముగ్గురు అక్కడికి అక్కడ చనిపోయారు. 11 మంది ప్రయాణీకులకు బలమైనదెబ్బలు తగిలాయి. వారిలో నల్గురు తర్వాత చనిపోయారు. ఈ సంఘర్షణలో మొత్తం 55 మంది క్షతగాత్రులైనారు.

ఇండియన్ పీనల్‌కోడు 302, 304, 148, 149, 336, 337 సెక్షన్ల క్రింద కాణా బిహ్‌పూర్‌లో కేసు నమోదు చేయబడింది.

కొంతమంది ప్రయాణీకుల నుండి 8 పాకులు, కొన్ని కత్తులు స్వాధీనపరచుకొనబడినాయి.

"మార్చి 26 న కొంత ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ పటాలం తాలూకువారు సెలవు మీద అస్సాం మెయిలులో ఇళ్లకు పోతున్నారు వీరు మణిపూర్ రోడ్డునడ్డ పనిచేస్తున్నారు. రైలులో వెనుకపెట్టెలో వీరు ప్రయాణం చేస్తున్నారు. అందులో కొంతమంది హాజ్ యాత్రికులు, ఇతరులు గూడా వున్నారు.

"ఆ పెట్టెలో ముందు కొంతతగాదా జరిగినట్లు తెలుస్తున్నది. అంతలో అందులో ప్రయాణంచేస్తున్న ఒక యాత్రికుడు కత్తితీసి ఒక కాన్‌స్టేబుల్‌ను పొడిచాడు. ఒక స్త్రీని, ఆమె శిశువునుగూడా పొడిచాడు. ఆ కాన్‌స్టేబుల్, ఆ స్త్రీ అక్కడికి అక్కడ మరణించారు, అక్కడితో ఆ పెట్టెలో సంఘర్షణ ప్రారంభమైంది. ఈలోగా రైలు కుర్చేలా స్టేషన్‌చేరుకుంది. ఆ స్టేషన్‌కి సుమారు సాయంత్రం 1-30 అయిఉండాలి. ఆ పెట్టె పెట్టె లోనేజనులు [illegible] పెట్టెలోని ఇతర ప్రయాణీకులుగూడా [illegible] ఆ తగాదాలో చేరారు.

"పూర్నియా జిల్లా మేజిస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటు సంఘటన జరిగిన ప్రదేశానికివచ్చి స్థానికపోలీసులబలం సహాయంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

"ఈ జరిగిన ఘర్షణలో ముగ్గురు అక్కడి అక్కడే మరణించారు. 11 మందికి బలంగాను, 55 మంది స్వల్పంగాను గాయాలు తగిలాయి. బాగా దెబ్బలుతగిలిన 11 మందిలోను 4 గురు ఆ తర్వాత చనిపోయారు.

"వైద్య సౌకర్యం నాన్‌సు కుర్చేలాస్టేషన్‌కు వెంటనే ఉరికించారు. క్షతగాత్రులకు వైద్యం జరిపించబడింది.

రోపన్‌ఖానం అపహరణ కేసు

పునర్విచారణలో నేరస్థులకు 5 ఏళ్లు శిక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 3: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వు ననుసరించి రోపన్‌ఖానం అపహరణ కేసు పునర్విచారణలో నిన్న మూడవ అదనపు సెషన్స్ జడ్జి శ్రీ ఎ. వెంకటయ్య రామచందర్‌సింగ్, మరో నలుగురికి ఐదు సంవత్సరాలు చొప్పున కఠినశిక్ష విధించారు.

56 పేజీల తీర్పులో న్యాయస్థానము మొదటి నేరస్థుడు రామచందర్‌సింగ్ ఐ. పి. సి. 109, 366 ఐ. పి. సి. 109 342 ల క్రింద నేరస్థుడుగా నిర్ణయించి సంవత్సరాలు చొప్పున కఠినశిక్ష విధించారు. మిగిలిన మలిక్ అహమ్మదాలీ ఉర్ఫ్ కయిజర్, మెయినుద్దీన్‌సార్వార్ హుస్సేన్, ఆరిబిన్ అహమ్మద్ ఉర్ఫ్ ఆలీహిల్సాన్‌లను ఐ. పి. సి. 34 శక్షన్‌లోచేర్చి 366, 342 శక్షన్‌ల క్రింద నేరస్థులుగాఎంచి శిక్ష విధించారు. కయిజరును ఐ. పి. సి. 506 క్రింద కూడా నేరస్థుడుగా నిర్ణయించి కూడా న్యాయమూర్తి శిక్ష విధించారు.

1963 మార్చి 13 న సాయంత్రము రోపన్‌ఖానంరోడ్డే బజారు వెడుతున్నది. కయిజరు, మరో ముగ్గురు దారికాచి, అమెను పట్టుకొని కారులోకి త్రోసి, ఉప్పల్‌లో రామచందర్‌సింగ్ దగ్గరకు తీసుకొని వెళ్ళారు. షా ఇనాయత్‌గంజ్‌లో పోలీసు ఇన్‌స్పెక్టరు పద్మారావు, సబ్ ఇన్‌స్పెక్టరు షేక్ మహ్మద్ ఈసా నేరస్థులను వెంటబడి ఉప్పల్‌లో ఒక గుడిసెనుండి ఆ స్త్రీని రక్షించారు. నేరస్థులను అరెస్టుచేసి నేరారోపణ చేశారు.

స్పెషల్ పోలీసు కేసుల సెషన్సుజడ్జి శ్రీ అవధాని 1963 ఆగస్టు 2న నేరస్థులు ఒక్కొక్కరికి 5 సంవత్సరాలు కఠినశిక్ష విధించారు. రామచందర్‌సింగ్‌కు రు. 500 లు జుల్మానా, చెల్లించకపోతే ప్రత్యామ్నాయముగా రెండు నెలలు శిక్ష విధించారు. సాంకేతిక కారణాలను పురస్కరించుకొని హైకోర్టు పునర్విచారణ జరగాలని ఉత్తర్వు చేశారు. పునర్విచారణ 12 రోజులు జరిగింది. 16 గురు సాక్షులను పరీక్షించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ అశోక ప్రాసిక్యూషన్ నడిపారు.

క్షయ నిర్మూలనకు జీవన ప్రమాణాలవృద్ధి అవసరం

రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: క్షయ నిర్మూలన సమస్యకు, ప్రజల జీవన ప్రమాణాలను పెంచే సమస్యకు సంబంధం ఉన్నదని రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నేడిక్కడ వెల్లడి చేశారు.

భారత క్షయ సంఘం రజతోత్సవాలు, వార్షిక సర్వసమావేశంలో మాట్లాడుతూ ఆయన ప్రజల ఆర్థిక ప్రమాణాన్నిపెంచగలిగితే క్షయరూపంలోని పెద్దసమస్య పరిష్కరింపబడుతుందని తెల్పారు.

క్షయ జాతీయసమస్య మాత్రమే కాకుండా అంతర్జాతీయ సమస్య అని కూడా రాష్ట్రపతి అన్నారు. భారతదేశంలో లక్షలాదిమంది క్షయతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి రావటానికి ముఖ్యమైన కారణాలు పుష్టికరమైన ఆహారం లేకపోవటం, నిరపాయకరమైన మంచినీటి సరఫరా లేకపోవటం మున్నగునవి. ఈ కారణాలను తొలగించటానికి శాయశక్తులా పాటుపడుతున్నట్టు రాష్ట్రపతి తెల్పారు.

సంఘం మాజీ అధ్యక్షురాలు శ్రీ శే. రాజకుమారి అమృతకౌర్ సేవలను ఆయన స్తుతించారు. సంక్షేమ కార్యకర్తలకు ఉడవలసిన ప్రధాన లక్షణాలు నిస్వార్థసేవ, ప్రజాసేవకు ఆత్మార్పణ అని, ఈ లక్షణాలు కొత్త అధ్యక్షురాలు డాక్టర్ సుశీలా నయ్యర్‌లో పుష్కలంగా ఉన్నాయని రాష్ట్రపతి అన్నారు.

ఆరోగ్యమంత్రి, సంఘాధ్యక్షురాలు అయిన డాక్టర్ సుశీలానయ్యర్ క్షయచికిత్సకు భారత్‌లోని ప్రతిజిల్లాలో తగినంతమంది వైద్యులు కావలసిన పరికరాలతో పూర్తి ఏర్పాట్లు కావింపబడిన క్లినిక్కులను ప్రభుత్వం వెల కొల్ప దలచిందని తెల్పారు.

విశాఖ రేవులో మరో బర్తు

నిర్మాణానికి పాలకవర్గం నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 3: రు. 50 లక్షల ఖర్చు అంచనాతో ఇక్కడ స్థాపించబడే ఎరువుల ఉత్పత్తి యంత్రాగారం ఉపయోగార్థం రేవు పడమర భాగంలో ఇంకో 'బర్తు'ను నిర్మించుటకు రేవు పాలక వర్గం నిశ్చయించినది. ఈ బర్తు నిర్మానాన్ని మంజూరు చేసింది కూడా.

సాలీనా 2 లక్షల టన్నులముడి పదార్థాల దిగుమతే కాకుండా, వేరే యంత్ర సామగ్రిని కూడా దిగుమతి చేస్తామని ఎరువుల కంపెనివారు హామీ ఇచ్చారు. ఇందు వల్ల రేవు రాబడి కూడా ఎక్కువ అవుతుంది.

సాలీనా రు. 2½ లక్షల అద్దెతో 500 ఎకరాల స్థలాన్ని ఎరువుల కంపెనికి మంజూరు చేశారు. మొదటి ఒడంబడిక 1973 వరకును, తరువాత ప్రతి 5 సంవత్సరాలకు అద్దెను మార్చుకునే షరతుతో ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది.

'కాశ్మీర్‌లో పాక్ దురాక్రమణ సంగతి మరువరాదు'

పాశ్చాత్యరాజ్యాలకు కెనడాప్రొఫెసర్ మందలింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: కాశ్మీర్‌లో "తన దురాక్రమణలోని ప్రాంతం నుంచి సైన్యాలను ఉపసంహరించవలసిన బాధ్యత పాకిస్తాన్ మీద ఉన్నప్పటికీ", అది ఇంతవరకూ ఆ పని చేయలేదన్న విషయం జ్ఞాపకం ఉంచుకోవాలని కెనడాకు చెందిన ప్రొఫెసర్ క్లేటన్ కిచన్ కాశ్మీర్ సమస్యపై భారత దేశం వాదాన్ని సమర్థిస్తూ, కాశ్మీర్‌లో జనవాక్యం కోరకలించాలని పదే పదే సూచిస్తున్న పాశ్చాత్య రాజ్యాలకు చెప్పారు.

శ్రీ క్లేటన్ ప్రస్తుతం భారత దేశంలో పర్యటిస్తున్నారు. కెనడా నుంచి వెలువడే "ది స్పెక్టేటర్" అన్న పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ ఆయన ఇంకా ఇలా పేర్కొన్నారు: కాశ్మీర్ ప్రజలకు తమ రాజకీయ ప్రతిపత్తిని స్వయంగా నిర్ణయించుకునే ప్రాథమిక హక్కు ఉండాలని భద్రతామండలిలో పదే పదే నొక్కి చెప్పటం జరిగింది. అయితే తన దురాక్రమణ చర్య ద్వారా సంపాదించిన భూభాగంపై సార్వ భౌమాధికారం చెలాయించేందుకు ఏదురాక్రమణ దారును అనుమతించ రాదన్న సూత్రానికి దీనితో సమానమైన ప్రాధాన్యం లభించక పోవటం విచారకరం."

పాకిస్తాన్ "ప్రమాదత్వాన్ని" నివారిస్తూ, అదేశం "ఒక పెద్ద సరిహద్దు యుద్ధాన్ని గాని, కనీసం భారత సమస్యలో కాశ్మీర్ నిటీ కరణకు వ్యతిరేకంగా మతయుద్ధాన్ని గాని "తెచ్చిపెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

"అంతే కాక పాకిస్తాన్ క్రూరత్వం రెండు సరిహద్దులలోనూ కనిపిస్తోంది. తూర్పు పాకిస్తానీ సైనికులు నిష్కారణంగా కాల్పులు జరపటమో, నిరంతరం సరిహద్దును అతిక్రమించటమో, పాకిస్తానీ సాయుధ సైనికుల అండతో పశువులను అపహరించుకుని పోవటమో, సరిహద్దు వివాదాలు తెచ్చి పెట్టటమో జరుగుతోంది. కాశ్మీర్‌లో యుద్ధ నిరమణ రేఖవద్ద భారత దేశం తన సైనిక దళాలను కేంద్రీకరిస్తోందంటూ పాకిస్తాన్ చేసిన అసత్యారోపణ సమితి పరిశీలకుల దర్యాప్తు మూలంగా బెడిసి కొట్టింది. ఆ ప్రాంతంలో సైన్యాలను కేంద్రీకరిస్తున్నది పాకిస్తానే గాని, భారత్ కాదని వారు పేర్కొన్నారు. పాక్—చైనాల మధ్య కుదిరిన ఒప్పందం దృష్ట్యా పాశ్చాత్య రాజ్యాలు చైనా ఏమిటో తెలుసుకొనటం భారత దేశానికి కష్టంగా ఉన్నది. లడక్ ప్రాంతంలో కొన్ని వేల చదరపు మైళ్ల ప్రాంతాన్ని పాకిస్తాన్ చైనాకు అమ్మివేసింది. ఆ ప్రాంతం రక్షణకు భారత దేశం ఇప్పటికే చాలా కష్టనష్టాలకు గురి కావలసి వచ్చింది." అని కూడా ఆయన వ్రాశారు.

భారతి

ఏప్రిల్ నెలసంచిక

మణిపూస—శ్రీ భట్టిప్రోలు కృష్ణమూర్తి
నయనతార—శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య
నన్నికవిద్వయము—శ్రీ దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డి
రెండు అవతారికలు—శ్రీ శాకరపర్తి ముఖలింగశర్మ
ఎం.ఎన్. రాయ్ తాత్త్వికదృష్టి-శ్రీ కల్లూరి బసవేశ్వరరావు
నాలో లోకం—శ్రీ అద్దేపల్లి రామమోహనరావు
తేజోరేఖలు—శ్రీ సంజీవదేవ్
ధరలు వాటి పరిణామం—శ్రీ వి. వి. రామమూర్తి
పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా—శ్రీ వాణీకుమార
వైదేశిక విధానంలో కోల్పోయిన కొన్ని అవకాశాలు—శ్రీ ఎ. జి. నూరాని
అనామకుడు—శ్రీ చంద్రమౌళి
హరవిలాసము కిరాతార్జునీయము—శ్రీ టి. వి. యం. అయ్యవారు
ప్రజలు: ప్రభుత్వం—శ్రీ జాన్‌స్ట్రాచీ
జాతక బలము—శ్రీ దివాకరుని వెంకటసుబ్బారావు
కవిప్రయోగ పరిశీలన—శ్రీ నిడుదవోలు వేంకటరావు
ఇంకా కలగూరగంప; లేఖలు; గ్రంథవిమర్శలు గలవు.

వెల రు. 1-0-0.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1 Acting Editor P.SriRamulu. Phone Madras 22244&21747; Hyderabad: 42703.



ప్రియతమా;
ఇక సెలవు!

స్వల్ప కాలం పాటు మీరు నా జీవితేశ్వరులుగా ఉన్నారు.
మనం ఇద్దరం కలసి కన్న కలలన్నీ ఇప్పుడు విధి దుర్విపాకం
నల్ల ఒక్క క్షణంలో పటా పంచలై పోయినాయి.
విధి మీ ప్రాణాలు హరించినది; నన్ను జీవచ్ఛవంలాగా ఉంచినది.

ఇంతకూ, మనం రోడ్డు ప్రమాదాలను తప్పించవచ్చు.
అయితే, తప్పించం. అదే అసలు విషాదకరమైన విశేషం:
ఈ ప్రమాదాలు వాటంతటవి జరగవు. వాటికి కారణం వేరే వుంటుంది;
ఏదో పొరపాటునో, అజాగ్రతవల్లనో, స్వార్థం మూలంగానో
అవి జరుగుతాయి. వాటిని సాధ్యమైనంతవరకు తగ్గించడానికి మనం
ఎంత స్వల్ప ప్రయత్నం చేసినా చాలు. అచ్చితంగా ఆ పని
చేయవచ్చు. చాలా ప్రాణాలను కాపాడవచ్చు. బహుశా
అది మీ ప్రాణం కూడా కావచ్చునేమో!

రోడ్డు భద్రత...
జీవన్మరణ సమస్య

రోడ్డు ప్రమాదాల నివారణ దృష్ట్యా
బర్మా షెల్
వారిచే జారీ చేయబడినది.